www.prajadarbar.net

ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

సంపుటి : 15 సంచిక : 64 కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం, హైదరాబాద్ TUESDAY , 23 , APRIL , 2024 పేజీలు : 8 వెల : రూ.2/-

తీహార్ జైలు అధికారులు చెప్పింది

అబద్ధం...

సూపరింటెండెంట్‌కు కేజ్రీవాల్ లేఖ రాశారు: ఆమ్ ఆద్మీ పార్టీ

తనకు రోజూ ఇన్సులిన్ ఇంజక్షన్లు కావాలని కేజ్రీవాల్ లేఖ రాశారన్న ఏఏపీ

ఆరోగ్యంపై ఆందోళన అవసరం లేదని ఎయిమ్స్ వైద్యులు చెప్పలేదన్న కేజ్రీవాల్

రాజకీయ ఒత్తిడి కారణంగా జైలు అధికారులు అబద్ధం చెప్పారని ఆరోపణ

ఢిల్లీ: తనకు రోజూ ఇన్సులిన్ ఇంజక్షన్లు కావాలంటూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైలు సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తనకు షుగర్ లెవల్స్ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిరోజు ఇన్సులిన్ తీసుకోవడానికి అనుమతి కోరుతున్నానని సోమవారం ఈ లేఖను రాశారని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఎయిమ్స్ వైద్యులు చెప్పినట్లుగా జైలు అధికారులు పేర్కొనడాన్ని ఆయన తోసిపుచ్చారు. జైలు అధికారులు రాజకీయ ఒత్తిడి కారణంగా అబద్ధం చెప్పారని జైలు సూపరింటెండెంట్‌కు రాసిన లేఖలో కేజ్రీవాల్ ఆరోపించారు. జైల్లో వార్తాపత్రికలను చదివిన తర్వాత అధికారులు చెప్పిన విషయం విని బాధపడ్డానని కేజ్రీవాల్ ఆలేఖలో పేర్కొన్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. తీహార్ జైలు అధికారుల ప్రకటనలు అబద్ధమని చెప్పినట్లు పార్టీ వెల్లడించింది. తాను ప్రతిరోజు ఇన్సులిన్ అడుగుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారని స్పష్టం చేసింది. ఎయిమ్స్ వైద్య నిపుణులతో కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 20నవీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని, ఆ సమయంలో ముఖ్యమంత్రి ఇన్సులిన్ అంశాన్ని ప్రస్తావించలేదని,అదేసమయంలో డాక్టర్లు కూడా సూచించలేదని తీహార్ జైలు అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో కేజ్రీవాల్.. సూపరింటెండెంట్‌కు లేఖ రాశారు.

20 రోజుల పాటు 21 జిల్లాల్లో సాగిన

యాత్ర..

ఈనెల 24న శ్రీకాకుళం జిల్లాలో బస్సు యాత్ర ముగింపు

తమ బతుకుల్లో వెలుగులు నింపిన నేతకు అడుగడుగునా జన నీరాజనం

రాయలసీమ.. దక్షిణ కోస్తా.. ఉత్తర కోస్తా.. ఉత్తరాంధ్ర.. ప్రాంతం ఏదైనా అదే ప్రభంజనం

మండుటెండల్లోనూ పిల్లల నుంచి పండుటాకుల దాకా ఒకే ఆరాటం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో అడగడుగునా కనిపించే దృశ్యాలివీ. ఎన్నికల హామీలను అమలు చేసి పాలనకు మానవీయత జోడించి సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారు. మీ బిడ్డ ప్రభుత్వం వల్ల మీకు మంచి జరిగి ఉంటే సైనికులుగా అండగా నిలవాలంటూ సీఎం జగన్ ఇస్తున్న పిలుపుతో కెరటాల్లా కదలి వస్తున్నారు. తమ బతుకుల్లో వెలుగులు నింపి, గుండెల్లో కొలువైన జననేతకు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు.

పేదింటి భవిష్యత్తు, రాష్ట్రం రూపురేఖలను మరింత గొప్పగా మార్చేందుకు మరో చారిత్రక విజయంతో వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు 'మేమంతా సిద్ధం' అని నినదిస్తూ సెల్‌ఫోన్ టార్చ్‌లైట్లను వెలిగించి బస్సు యాత్ర సాగినంత దూరం సంఘీభావం తెలుపుతున్నారు. చెదరని చిరునవ్వుతో జనంతో మమేకమవుతూ..

భవితపై భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న సీఎం జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటామని హామీ ఇస్తున్నారు.

రాయల సీమ.. దక్షిణ కోస్తా.. ఉత్తర కోస్తా.. ఉత్తరాంధ్ర.. ప్రాంతమేదైనా అదే జనస్పందన. గత 58 నెలల సుపరిపాలనతో సీఎం జగన్ ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నది బస్సు యాత్రతో ప్రస్ఫుటితమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బస్సు యాత్రను ఓ విజేత జైత్రయాత్రగా అభివర్ణిస్తున్నారు.

కూటమి వెన్నులో వణుకు..

కృష్ణమ్మ తరంగాలతో పోటీ పడుతూ విజయవాడరోడ్ షోకు జనవాహిని తరలిరాగా రాజమహేంద్రవరం రోడ్ షోలో అఖండ గోదావరిని తలపిస్తూ ప్రజలు పోటెత్తారు. సాగరంతో పోటీపడుతూ విశాఖపట్నం రోడ్ షో ఉప్పొంగింది. బస్సు యాత్ర సాగిన 21 జిల్లాల్లో జరిగిన రోడ్ షోలకూ ఇదే రీతిలో జనం పోటెత్తారు. బస్సుయాత్రలో భాగంగా పొద్దుటూరు, నంద్యాల, ఎమ్మిగనూరు, మదనపల్లె, పూతలపట్టు, నాయుడుపేట, కావలి, కొనకనమెట్ల, పిడుగురాళ్ల, ఏటుకూరు(గుంటూరు శివారు), గుడివాడ, భీమవరం, అచ్చంపేట జంక్షన్ (కాకినాడ సమీపంలో), చింతపాలెం (అనకాపల్లి సమీపంలో) నిర్వహించిన బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో జనం తరలి వచ్చారు.

పెత్తందారులపై పోరుకు సిద్ధమంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ లక్షలాది మంది చేతులు పైకెత్తి సెల్‌ఫోన్‌లలో టార్చ్‌లైట్లు వెలిగించడంతో బహిరంగ సభల ప్రాంగణాలు ఆకాశంలో చుక్కలను తలపించాయి. ఉమ్మడి రాష్ట్రం.. తెలుగు రాష్ట్రాల చరిత్రలో సీఎం జగన్ బస్సు యాత్ర అతి పెద్ద ప్రజాయాత్రగా నిలిచిపోతుందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

సామాన్యులతో కలిసి అసమాన్యుడు చేస్తున్న ఈ యుద్ధ కవాతు టీడీపీ–జనసేన–బీజేపీ వెన్నులో వణుకు పుట్టిస్తోంది. బస్సు యాత్రకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేని టీడీపీ నేతలు తమ పార్టీ మూకతో సీఎం జగన్‌పై విజయవాడ రోడ్ షోలో హత్యాయత్నానికి తెగబడ్డారు. పదునైన సిమెంట్ రాయితో గురిపెట్టి కొట్టడంతో నుదుటిపై తీవ్ర గాయమైనా వెరవకుండా సీఎం జగన్ బస్సు యాత్రను కొనసాగిస్తున్నారు.

తప్పుడు కేసులు పెట్టి వేధించిన అధికారులను

ఉద్యోగాల నుంచి తొలగిస్తాం

అమరావతి, ఏప్రిల్, 22 :

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యువతులు అదృశ్యమయ్యారని... తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిస్ అయిన యువతుల ఆచూకీ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. విపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని... తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై న్యాయ విచారణ జరిపిస్తామని, తప్పు చేసిన అధికారులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి పోకుండా ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలను చట్టబద్ధం చేస్తామని అన్నారు. మంగళగిరి మండలం కాజాలోని ఏఆర్ అపార్ట్‌మెంట్ వాసులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో

టీడీపీ అభ్యర్థిగా రఘురామ

ఉండి ఎమ్మార్వో ఆఫీసులో నామినేషన్ దాఖలు చేసిన రఘురామకృష్ణరాజు

తన నివాసం నుంచి ఉండి ఎమ్మార్వో ఆఫీసు వరకు భారీ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు

నరసాపురం: చివరి నిమిషంలో ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ టికెట్ దక్కించుకున్న నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు నామినేషన్ దాఖలు చేశారు. ఉండి ఎమ్మార్వో ఆఫీసులో రిటర్నింగ్‌అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ ఉదయం 10 గంటలకు పెద అమిరం గ్రామంలోని తన నివాసం నుంచిభారీ ర్యాలీతో బయల్దేరిన రఘురామకృష్ణరాజు ఉండి ఎమ్మార్వో ఆఫీసుకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనడంతోకోలాహలం నెలకొంది. మెడలో టీడీపీ కండువా,తలకు గుడ్డ, కళ్లకు పోలరైజ్డ్ సన్‌గ్లాసులు ధరించిన రఘురామర్యాలీలో ఉత్సాహంగా కనిపించారు. పశ్చిమ జిల్లాటీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజుకూడాపాల్గొన్నారు. వీరిద్దరినీ అభిమానులు భారీ గజమాలతో సత్కరించారు.

భద్రాచలం ఆలయంలో

వింత శబ్దాలు..!

భయపడుతున్న భక్తులు

ఆలయ తూర్పు మెట్ల వైపు నుంచి శబ్దాలు

భద్రాద్రి ఆలయంలో వస్తున్న వింత శబ్దాలు భక్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఆలయతూర్పు మెట్లవైపు నుంచి విమానం వెళ్తున్నట్టుగా శబ్దం వస్తోంది. అయితే, అది ఎక్కడి నుంచి వస్తోందో తెలియక భక్తులు భయపడుతున్నారు. తూర్పుమెట్లసమీపంలో ఉన్న జల ప్రసాదానికి నీరు సరఫరా చేసేక్రమంలో పైపుల మధ్య గాలి ఒత్తిడి పెరగడం వల్ల ఇలా శబ్దం వస్తుండవచ్చని కొందరు చెబుతున్నారు. అయితే, ఇలా నీటిని సరఫరా చేయడంకొత్తకాదు కదా?అనిమరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇదినిరంతర ప్రక్రియేనని చెబుతున్నారు. ఆలయ అధికారులు వెంటనే ఈశబ్దం ఎక్కడి నుంచి వస్తోందో కనుక్కొని నివారించాలని భక్తులు కోరుతున్నారు.

జగన్ పాలనపై నిరసనగా ఢిల్లీలో వేలు నరుక్కున్న ఏపీ మహిళ

జగన్ అరాచకాలను దేశం దృష్టికి తీసుకురావాలనే చేశానంటూ వీడియో

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ లను కలుస్తానని వెల్లడి

పత్తిపాడు నియోజకవర్గంలో జగన్ సర్కారు అరాచకాలకు అంతేలేకుండా పోయిందని ఆవేదన

ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కారు అరాచక పాలన కొనసాగిస్తోందని ఆరోపిస్తూ, ఓ మహిళ ఏకంగా తన బొటనవేలును కోసుకుని నిరసన తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ లను కలుసుకునే ప్రయత్నం చేసింది. వారిని కలవడం వీలుకాకపోవడంతో జగన్ పాలనలో ఏపీలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో తన వేలును నరుక్కున్నట్లు తెలిపింది. ఈమేరకు సోషల్ మీడియాలో బాధితురాలు విడుదల చేసిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్ గా మారింది.

వీడియోలోని వివరాల ప్రకారం..: ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గానికి చెందిన కోపూరు లక్ష్మి ఆదర్శ మహిళా మండలి అధ్యక్షురాలు. పత్తిపాడు నియోజకవర్గంలో జగన్ ప్రభుత్వం అరాచకాలకు అంతులేకుండా పోయిందని ఆమె చెప్పారు. మహిళలతో గంజాయి అమ్మించడం మొదలుకొని తప్పుడు పత్రాలతోఆస్తులను, భూములను కాజేయడం వంటి దారుణాలు ఎన్నో జరుగుతున్నాయని వాపోయారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై దాడులు, కత్తులు, రాడ్లతో బెదిరించడం నిత్యకృత్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

విజయవాడ తూర్పులో మరోసారి

టీడీపీ జెండా ఎగరడం ఖాయం

జగన్ ప్రభుత్వ వైఫల్యాలే తమ ప్రచార అస్త్రాలు: గద్దె రామ్మోహన్

విజయవాడ: విజయవాడ తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా నేడు గద్దె రామ్మోహన్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామ్మోహన్ నామినేషన్ కార్యక్రమం కోసం వేలాది మంది టీడీపీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. భారీ ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి గద్దె రామ్మోహన్ నామినేషన్ వేయనున్నారు. ప్రస్తుతం ర్యాలీ కొనసాగుతోంది. మరోవైపు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలో మూడోసారి టీడీపీ జెండా ఎగరడం ఖాయమని చెప్పారు. టీడీపీ అభిమానుల అండతో హ్యాట్రిక్ విజయం సాధిస్తామని తెలిపారు. మన వల్లే తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని కొందరు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఎవరేం చేశారో ప్రజలకు తెలుసని...అబద్ధాలు ప్రచారం చేసే వారికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలనే ప్రచార అస్త్రాలుగా చేసుకుంటామని చెప్పారు. జగన్ మోసాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. జనసేన, బీజేపీ మద్దతుతో 50 వేల మెజార్టీ సాధిస్తాననే నమ్మకం తనకుందని చెప్పారు. ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించబోతోందని... చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గులదస్తగిరిని అఖండ మెజార్టీ తో గెలిపిస్తాం.!

- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు
-టీడీపి సీనియర్ నాయకుడు డి.విష్ణు వర్ధన్ రెడ్డి తో కలసి పని చేస్తాం.
-కోడుమూరు లో టిడిపి జెండా ఎగురవెస్తాం.



సి.బెళగల్ – ప్రజాదర్బార్ఏప్రిల్ – 22సి.బెళగల్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పి.నాగరాజు ఆధ్వర్యంలో ముప్పై కుటుంబాలు మద్దతు తెలిపారు నియోజకవర్గ సీనియర్ నాయకులు డీ.విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో తన నివాసంలో ఆదివారం మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని వర్గ భేదం లేకుండా అందరం కలిసి గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం పి. నాగరాజు మాట్లాడుతూ కొడుమూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బొగ్గుల దస్తగిరి గెలుపుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి నీ గెలిపిస్తామని మాటిచ్చారు. ఈ సందర్భంగా సి.బెళగల్ ఎస్సీ కాలనీ వాసులు యువకులు వైసిపి పార్టీని విడి టిడిపి పార్టీలో చేరారు .పార్టీలో చేరిన వారు శివ,ఎలీషా,కర్ణ,ఇస్తారాలు, గోపాల్,ఈరన్న, మోజేష్,అబ్రహం, విరన్న,రాజు,నత్తనేలు, మహేష్,ప్రతాప్,సంపత్,బుజ్జి, అశోక్,బోయేజ్,అశోక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలి :పచ్చారపల్లి రాఘవేంద్ర రెడ్డి

ప్రజా దర్బార్ హాలహర్వి మండల :-ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆలూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుసినే విరుపాక్షి నామినేషన్ కార్యక్రమం 23-04-2024 మంగళవారం సమయం 09:00 గంటలకు ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో సాయిబాబా

దేవాలయం నుండి తహాశీల్దార్ ఆఫీస్ వరకు భారీ ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు అని పచ్చారపల్లి రాఘవేంద్ర రెడ్డి అన్నారు.జననేత బుసినే విరుపాక్షి నామినేషన్ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఆరు మండలాల కన్వీనర్లు, కో కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, సొసైటీ చైర్మన్లు, కెడిసిసి డైరెక్టర్లు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,జేసిఎస్ మండల ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, విద్యా కమిటీ చైర్మన్లు, బూత్ కమిటీ మెంబర్లు, నీటి సంఘం అధ్యక్షులు, రైతు సంఘం అధ్యక్షులు, గృహ సారధులు, పార్టీ అనుబంధ విభాగాలు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు,యువత మీడియా ప్రతినిధులు, బుసినే విరుపాక్షి ని ప్రేమించే ప్రతి గుండె, పెద్ద ఎత్తున తరలివచ్చి బుసినే విరుపాక్షి ని ఆశీర్వదించి ఆశీస్సులు ఇవ్వాలని, నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానిస్తున్నాము తెలిపారు.

మండలంలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు

సి. బెలగల్– ప్రజాధర్బార్ ఏప్రిల్ 22 : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం గొల్లలదొడ్డి గ్రామంలో కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేలాల అందిస్తామన్నారు, సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు సి. బెళగల్ మండలంలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు పోలీసుస్టేషన్ పరిధిలోని గొల్లలదొడ్డి గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు సిఐ మన్సురుద్దీన్ , కోడుమూరు ఎస్సై బాలనరసింహులు, గుడూరు ఎస్సై హనుమంతయ్య, బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి పాల్గొన్నారు. గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగం పట్ల జాగృతపరుస్తూ అవగాహన ర్యాలీ

SVEEP
భారత ఎన్నికల సంఘం
నీ ఓటు నీ భవిష్యత్తు
ప్రజాస్వామ్యంలో ఓటే అతిబలమైన ఆయుధం

కర్నూలు ప్రజా దర్బార్ ఏప్రిల్ 22 : కేంద్ర ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ఐ.ఎ.ఎస్ గారు మరియు 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కర్నూలు నగర పాలక కమిషనర్ భార్గవ్ తేజ అదేశముల మేరకు, సోమవారం. 22వ తేదీ కర్నూలు నగరంలోని మూడవ వార్డు పరిధిలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యంఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రజలను ఓటు హక్కు వినియోగం పట్ల జాగృతపరుస్తూ ఈ ర్యాలీ, 204 నుండి 213 వరకు నంబర్లు గల పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రాంతాలలో, అనగా వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం(చిన్నమ్మవారిశాల) వద్ద మొదలై బండిమెట్ట శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, ఛత్రిభాగ్, గనిగల్లీ, చిన్నమార్కెట్, సాగుమండి వీధి మీదుగా పూల బజార్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య , ఎలక్షన్ డి టి ధనుంజయ , సంబంధిత బిఎల్ఓ లు, సి ఓ, ఆర్ పిలు, పొదుపు మహిళా గ్రూపు సభ్యులు, యస్వైపి కార్యకర్తలు, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే సాయి ప్రసాద్

కర్నూలు /ఆదోని ఏప్రిల్ 22: - వైఎస్సార్సీపీ ఆదోని నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డి సోమవారం నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,

అభిమానులు పెద్ద ఎత్తున తరలిరా వాలని ఆ పార్టీ నాయకుడు మనోజ్కుమార్రెడ్డి ఆదివారం పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక ఎస్కేడీ కాలనీలోని వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో రిటర్నింగ్ ఆఫీసర్ ఛాంబర్ నందు ఆదోని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఆదోని -146 అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి/సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కు నామినేషన్ పత్రాలు అందచేసిన వై.ఎస్.ఆర్.సి.పి పార్టీ అభ్యర్థి వై. సాయి ప్రసాద్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు.

RETURNING OFFICER
ADONI TIMES
AT NEWS

సంక్షేమ పథకాలు పాలన సాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలి

: శ్రీమతి బుట్టా రేణుక

(ప్రజా దర్బార్)22-04-2024 తేదీన ఎమ్మిగనూరు : పట్టణంలో 30, 31వ వార్డులు సోమప్ప నగర్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక గారు, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వై.రుద్ర గౌడ్ గారు, 30,31వ వార్డ్ కౌన్సిలర్లు సిద్ధా శ్రావణి, చెన్నమ్మ గార్లు, పార్టీ శ్రేణులతో కలిసి, గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక గారు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి గడిచిన ఈ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు, ఎంపీ అభ్యర్థి అయిన బి వై రామయ్య కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారం లో బుట్టా శివ నీలకంఠ గారు, వార్డు ఇన్ చార్జ్ లు పాల శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, గురుదాస్, వార్డు నాయకులు హేమలత,రేఖ,సాయి శ్రీనివాసులు, డీలర్ మధు, శ్రీనివాసులు, వెంకటేష్ శివ వినోద్ ఉరుకుంద గిరి ఆంజనేయ శ్రీరాములు తిమ్మప్ప దరగయ్య, రాష్ట్ర కుర్ని చైర్మన్ బుట్టా శారద, జిల్లా వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ బి ఎన్ నాగరాజ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబెర్ అబ్రార్, కౌన్సిలర్లు డిస్ కేశవరెడ్డి సుధాకర్, వార్డు ఇన్చార్జిలు విశ్వనాథ రమేష్, కోటకొండ నరసింహ, నాయకులు మాధవస్వామి, యు రమేష్,ఇంద్రసేనారెడ్డి, కుమార్, ఖజా, సురేష్ చౌదరి, భాస్కర్ రెడ్డి, గురవయ్య మాబు భాష, ఉరుకుంద గౌడ్, గట్టు జయరాముడు, గద్దం ఆంజనేయ, నరసరాజు, యూనుఫ్,టి కే గౌస్, ఫక్రుద్దీన్,మంజునాథ్, షేక్ చాంద భాష, రఘువీర్, ఫయాజ్, ఉ బేద్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేద వాడి రక్తం తాగే జలగా కావాలా...

కష్టాల్లో ఉండే రాష్ట్రానికి సంపద సృష్టించే నాయకుడు చంద్రన్న కావాలా..

ఇంటింటా ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి సోదరుడు రామకృష్ణ రెడ్డి,తెలుగు యువత సురేష్ నాయుడు సతీష్ నాయుడు

కౌతాళం ఏప్రిల్ 22 సోమవారం రోజున కౌతాళం మండలం నందు ఏరిగేరి మరియు తోవి గ్రామము నందు ప్రతి ఇంటింటికీ వెళ్తూ జగన్ గత 5 సం"లుగా రాష్ట్రములో విధ్వంసం సృష్టిస్తూ, నిత్యావసర సరుకుల పై ధరలు పెంచుతూ, రవాణా, కరెంటు చార్జీలు ప్రజల జీవనం పై బాదుతూ, అణగారిన కులలపై దాడి చేస్తూ,ప్రశ్నిస్తే పోలీసు అధికారులతో కేసులు నమోదు చేస్తూ,పెట్టుబడులను వెనక్కి పంపిస్తూ, నిరుద్యోగుల కడుపు కొట్టేసిన ఏకైక ముఖ్యమంత్రి అంటే అది ఈ సైకో జగన్ అని చెప్తారని ప్రజలకు వివరిస్తూ,బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు.ఈసారి ఎలాంటి పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్రం ప్రజలు చంద్రన్నకు పట్టం కట్టాలని వేచి చూస్తున్నారని కొనియాడారుగ్రామ నాయకులు రామలింగన్నా, బసవరాజు, గిడ్డయ్య, కొరివి ఆంజనేయ, శ్రీరాములు,అంజి, విరెష్,సుంకప్ప,స్వామి,రామాంజినేయులు సైకిల్, కురువ బసప్ప,సీనియర్ నాయకులు చిన్న సిద్దయ్య, హాల్వి సిద్దప్ప, ముకన్న, కురువ వీరెష్,ఈరన్న,నరసన్న మరియు మండల కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేసిన పార్లమెంట్ అభ్యర్థి రామ పుల్లయ్య యాదవ్

కర్నూలు ప్రజా దర్బారు ఏప్రిల్ 22 : కర్నూలు కలెక్టరేట్ లో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి కర్నూలు -18 పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన కి నామినేషన్ పత్రాలు అందచేసిన కర్నూలు పార్లమెంట్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామపుల్లయ్య యాదవ్. ఆయనతోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాలతోనే అభివృద్ధి అంటున్న టిడిపి నాయకులు

(ప్రజా దర్బార్) ఎమ్మిగనూరు 22-04-2 024న ఎమ్మిగనూరు పట్టణంలోని 9 వ వార్డుకు చెందిన తటస్థ మహిళలు మస్తాన్ బి, హసీనా, రాబియా, శేఖన్ బి, సలిమ, మాబ్బి, షాజ , అయిష, మొహమ్మద్ బి, దూద్ పీర మరియు వారి అనుచరులు సుమారు 50 మంది మహిళలు 9 వార్డు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరినారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ 6 పథకాలకు మరియు గతంలో గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి గారు నిర్వహించిన వివిధ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సంధ్బంగా వీరికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి టిడిపి పార్టీ అభ్యర్థి గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి

శ్రీమతి గౌరు చరిత రెడ్డి

నంద్యాల జిల్లా/ పాణ్యం ప్రజా దర్బార్ ఏప్రిల్ 22 :- పాణ్య%శీ% నియోజకవర్గం గడివేముల మండలం ఆళ్లగడ్డ, భుజునూరు,గ్రంథివేముల గ్రామలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, నియోజకవర్గంలో గ్రామాలలో అభివృద్ధి చేసే బాధ్యత నాది అని,ఈ వైసిపి ప్రభుత్వం లో ఏ అభివృద్ధి జరగలేదు అని,చంద్రబాబు ని ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాల్సిన అవసరం మన రాష్ట ప్రజలకు చాలా అవసరం అని అభ్యర్థిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గౌరు చరిత రెడ్డి .ఈ కార్యక్రమంలో బుజునూరు గ్రామానికి సుబ్బారాయుడు తో పాటు 10 కుటుంబాలు గౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి,మురళీ రెడ్డి,చిందుకురు సర్పంచ్ అనసూయమ్మ, బిలకల గూడూరు రఫిక్,ఫరూఖ్ బుజునురు పంట రామచంద్ర రెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి,బొల్లవరం సుభద్రమ్మ, పెసరవాయి వద్దు లక్ష్మీ దేవీ, గ్రంధి వేముల రామ్మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,రసూల్ జామల్, గని హర్ష,బిలకల గూడూరు ప్రకాష్ రెడ్డి,మరియు టీడీపీ బిజెపి జానసేనా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సంపాదకీయం

మితిమీరుతున్న ప్రలోభాలు..!

ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం కోసం రాజకీయ పార్టీలు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. వాటిని అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తూ ఉంటుంది. ఓటర్లకు నేరుగా నగదు పంపిణీ నుంచి మొదలుపెట్టి మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి వంటి విలువైన లోహాలు, ఖరీదైన బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది. దీన్ని అరికట్టేందుకు ఈసీ ప్రతి రాష్ట్రంలో జనరల్ అబ్జర్వర్లతో పాటు పోలీస్ అబ్జర్వర్లను పెట్టి, ప్రభుత్వ యంత్రాంగంతో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజూ దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రూపంలో రికవరీ జరుగుతోంది. మార్చి 1 నుంచి ఇప్పటి వరకు లెక్కేస్తే మొత్తం రూ. 4,650 కోట్ల విలువైన రికవరీ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరుగుతోంది. పార్లమెంట్‌కు జరిగిన మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్నికల్లో ఇది అత్యధిక మొత్తంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులో నగదు రూపంలో రూ. 395.39 కోట్లు స్వాధీనం చేసుకోగా, బంగారం ? ఇతర విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్టు ఈసీ వెల్లడించింది. అలాగే మద్యం రూపంలో రూ. 489.31 కోట్లు విలువచేసే 3.58 కోట్ల లీటర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. గంజాయి నుంచి మొదలుపెట్టి కొకైన్ వరకు వివిధ రూపాల్లో ఉన్న మాదకద్రవ్యాలను కూడా ఈసీ అధికారులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం జరిగిన రికవరీల్లో రూ. 2,068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే.. రికవరీల్లో సింహభాగం (45%) వాటా మాదకద్రవ్యాలదే అని అర్థమవుతోంది. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నామని వివరించింది.దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకోగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం కలిపి ఈసీ స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3,475 కాగా, ఆ రికార్డును ఈసీ ఇప్పటికే అధిగమించి దూసుకెళ్తోంది. జూన్ 1తో ముగియనున్న 7 విడతల ఎన్నికల నాటికి ఈసీ ఇంకా ఎంత మొత్తంలో రికవరీ చేసుకుంటుంది అన్నది ఊహకే అందడం లేదు. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ దేశవ్యాప్తంగా తనిఖీలు, రికవరీల్లో కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా సమన్వయంతో ఎన్నికల అధికారులు, బృందాలు పనిచేయగల్గుతున్నాయి. ఈ సిస్టం పరిధిలో 6,398 వేర్వేరు విభాగాలకు చెందిన జిల్లా నోడల్ అధికారులు, 734 మంది రాష్ట్ర నోడల్ అధికారులు, 59,000 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఉన్నాయి. ఈ సిస్టమ్‌ను ఉపయోగించడంపై నోడల్ ఆఫీసర్లకు ముందస్తుగా ఈసీ శిక్షణ ఇచ్చింది. దీన్ని 2023 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ఆ ఏడాది జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 2014.26 కోట్ల మేర సొమ్ము, మద్యం తదితరాలను స్వాధీనం చేసుకోగలిగింది. ఈ క్రమంలో నగదు, బంగారం వంటి విలువైన లోహాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు బృందాలు ఇన్‌కం ట్యాక్స్, రాష్ట్ర పోలీసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్, పోస్టల్ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తుండగా, మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర పోలీసులు, ఆయా రాష్ట్రాల ఎక్సైజ్ విభాగం అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. ఇలా అనేక దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలను ఎన్నికల విధుల్లో వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఏ అంశాన్నీ వదిలిపెట్టకుండా కఠినంగా నిఘా అమలు చేస్తున్నట్టు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుంచీ ఈ రికవరీలు జరుగుతుండగా.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 12,000 కోట్లు విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ సీ-విజిల్ ఇందులో కీలకపాత్ర పోషించింది. ప్రజల భాగస్వామ్యంతో 3,262 ఫిర్యాదులతో నగదు, మద్యం, ఉచిత బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వివరించింది.. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహించడానికే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఈ క్రమంలో కఠినంగా తనిఖీలు జరుగుతున్నాయని వెల్లడించారు. విధినిర్వహణలోఅలసత్వం ప్రదర్శిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు సహాఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోడానికి ఈసీ ఏమాత్రం వెనుకాడడం లేదు. తమిళనాడులోని నీలగిరి ప్రాంతంలో ఓ ప్రముఖ నేత కాన్వాయ్‌ను తనిఖీ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించినందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌పై ఈసీ వేటు వేసింది. ఒక రాష్ట్రంలోసీఎం కాన్వాయ్, మరో రాష్ట్రంలో డిప్యూటీ సీఎం కాన్వా య్‌ను తనిఖీ చేయకుండా వదిలేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది.అంతేకాదు, ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకులకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుం టున్నట్టు తెలిపింది.

అన్నదాతలు వద్దంటున్నా బలవంతపు బిగింపు

అనంతపురం:తమ పొలాల్లో విద్యుత్తు మీటర్లను బిగించొద్దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారికి మద్దతుగా ప్రతిపక్ష, వామపక్ష, రైతు సంఘాల నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు మీటర్ల బిగింపుపై వ్యతిరేకించినా వైకాపా ప్రభుత్వం మాత్రం ముందుకే వెళ్తోందని, రైతులకు సమాచారం ఇవ్వకుండా ఏకంగా వారి పొలాల్లోకి శిర్డీ సాయి గుత్తేదారు సంస్థ సిబ్బంది వెళ్లి మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఏ విధంగా రీడింగ్ తీస్తారో అనే విషయంపై రైతులకు అవగాహన లేదన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో 22 వేల మీటర్లను బిగించామని విద్యుత్తు అధికారుల లెక్కలు చెబుతున్నా వీటికి ఇప్పటి వరకూ బిల్లులు జారీ చేయకపోవటం గమనార్హం. రైతుల పొలాల్లో ఒక్కో మీటరుకు విద్యుత్తు శాఖ రూ. 11,660 ధర నిర్ణయించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో 2.70 లక్షల వ్యవసాయ సర్వీసులకు 2024 ఆగస్టు నెలాఖరులోపు విద్యుత్తు మీటర్లను సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు. కాంట్రాక్టు శిర్డీ సాయి సంస్థ దక్కించుకుంది. ఈ సంస్థ సిబ్బంది హిందూపురం, గుత్తి డివిజన్ పరిధి మారుమూల గ్రామాలు, కదిరి పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 22 వేల మీటర్లను బిగించినట్లు అధికారులు చెబుతున్నారు. మీటర్లు బిగించుకోకపోతే విద్యుత్తు సర్వీసు తొలగిస్తామని, రాయితీలు నిలిపివేస్తామని బెదిరిస్తుండటంతో కొంతమంది రైతులు మనోవేదనకు గురవుతున్నారు. భవిష్యత్తులో మీటర్ల బిగింపు ద్వారా వచ్చే నష్టం తెలిసినా అధికార పార్టీ అన్న నెపంతో కొన్నిచోట్ల ఏమీ మాట్లాడకుండా ఊరుకుండి పోతున్నారు. నీ కనీసం మీటర్లు ఎలా పనిచేస్తాయి, రీడింగ్ ఎలా తీస్తారన్న వివరాలపై అవగాహన కల్పించకపోవడంతో కర్షకులు మండిపడుతున్నారు. కమీషన్ల కోసం రైతుల పొలాల్లో మీటర్లను బిగించేందుకు సీఎం జగన్ ముందుకు వచ్చారు. రైతులందరం కలిసి అడ్డుకుంటున్నాం. రైతులను బెదిరించి వారితో దొడ్డిదారిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ పేరుతో బ్యాంకు ఖాతా వివరాలను తీసుకుని సర్వీసులకు మీటర్లు బిగిస్తున్నారు.

మఠం భూముల సంరక్షణలో నిస్తేజం

తిరుపతి :హథీరాంజీ మఠం భూములకు రక్షణ కరవైంది. మఠం ఆస్తులు, భూములు నగరంలో పెద్దఎత్తున ఉండగా వాటిని ఎక్కడికక్కడ ఆక్రమించేస్తున్నారు. నగరాభివృద్ధిలో భాగంగా చేస్తున్న పనులతో కొంత అన్యాక్రాంతమవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు నూతనంగా నిర్మించారు. మధ్యలో కూడళ్లు.. వాటిలో విగ్రహాలు ఏర్పాటు చేశారు. తిరుచానూరు నుంచి లక్ష్మీపురం కూడలి వరకు శ్రీనివాససేతు కింద ఇరువైపులా పాదచారులు నడిచేందుకు వీలుగా ఫుట్పాత్‌ను ఏర్పాటు చేశారు. గతంలో రోడ్డుపై ఉన్న వ్యాపారాలను ఫుట్పాత్ ఆవలకు తరలించాలన్న నగరపాలక సంస్థ సూచనలతో మఠం భూముల్లో పాగావేస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని తెల్లగుంట సర్వే నంబరు 57/1, 57/3లో గతంలో 20 ఎకరాల పైగా మఠం భూమి ఉండేది. ప్రభుత్వ, తితిదే భవనాల నిర్మాణాలకు, రోడ్డుకుపోను కొంత భూమి మిగిలింది. శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల ఎదుట, శ్రీపద్మావతి కల్యాణ మండపాలకు పక్కన మిగిలిన భూమిని ఏళ్లుగా వదిలేశారు. మహంత్ అర్జున్‌దాస్ సస్పెండ్ అయిన తరువాత పట్టించుకొనేవారు కరవయ్యారు. తిరుచానూరు రోడ్డులోని మఠం భూమిలో కార్పొరేషన్ అధికారులు కొంత రోడ్డు వేశారు. మధ్యలో కొన్ని బొమ్మలు ఏర్పాటు చేశారు. భూమి యజమాని అయిన మఠానికి చెందిన అధికారులకు ఇంతవరకు కార్పొరేషన్ అధికారులు సమాచారం ఇవ్వలేదని అధికారులు అంటుండగా.. అధికారులు సైతం పరిశీలన చేయకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ః తిరుచానూరు రోడ్డు.. శ్రీపద్మావతి కల్యాణ మండపాలకు పక్కననున్న మఠం భూమి అన్యాక్రాంతం అవుతోంది. గతంలో భైరాగిపట్టెడ మార్గంలోని చిన్నపాటి వ్యాపారులను ఖాళీ చేయించి పక్కనే రోడ్డుపై ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. స్థానిక నాయకుల ప్రోత్సాహంతో వారు మఠం భూమిలో పాకలు వేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. తోపుడుబండ్ల నుంచి పార్కింగ్ వరకు అనువుగా స్థలాన్ని చదునుచేస్తూ పోతున్నారు. మరోవైపు వాహనాల్లో తీసుకొచ్చిన చెత్తను అక్కడే వేస్తున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మఠం భూమి ప్రైవేటు వ్యాపార సముదాయంగా మారే అవకాశం ఉంది.

పరిశ్రమలు పరార్

నాయుడుపేట: స్థానికులకు ఉపాధి అవకాశం కల్పిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ హామీలు నీటి మూటలుగానే మిగిలాయి. ప్రజా సంకల్పయాత్ర సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఆయన స్థానికులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేరలేదు. ఓజిలి మండలం అత్తివరంలో 406.26 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేశారు. ఇందులో 64 ప్లాట్లు ఏర్పాటు చేశారు. సుమారుగా 14 ప్లాట్లు పూర్తి కాగా మరో కొన్ని పరిశ్రమలు దరఖాస్తు చేసుకున్నాయి. సుమారుగా 17వరకు పరిశ్రమలు రాగా కొన్ని మూతపడ్డాయి. సుమారుగా 40 ప్లాట్లు ఖాళీగానే ఉన్నాయి. ఇక్కడవాడలో 12.21 ఎకరాలు కామన్‌ఏరియా కాగా ఇక్కడ పరిపాలన భవనం, ఇందులో బ్యాంకు, ఏటీఎం, క్యాంటీన్, తపాలా శాఖ కార్యాలయం, వే బ్రిడ్జి, ట్రక్ పార్కింగ్ ఏరియా, ఫైర్ స్టేషన్, ఫుడ్, హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవన్నీ ఇక్కడ ఏర్పాటు కాకపోగా వచ్చే పరిశ్రమలు వెనక్కి వెళ్లాయి. ముమ్మాయపాళెం రెవెన్యూ మాచవరం వద్ద సుమారుగా 100 ఎకరాల్లో ఏర్పాటు చేయదలిచిన ప్రీమియర్ ఎక్స్‌ప్లోసివ్ లిమిటెడ్ కంపెనీ ఐదేళ్లుగా ప్రయత్నిస్తున్నా భూమి అప్పగింత చేపట్టలేదు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీలను రెచ్చగొడుతున్న అధికార పార్టీ నాయకుల తీరుతో పరిశ్రమ వెనక్కి మళ్లింది. పెళ్లకూరు మండలం శిరసనంబేడులో ఏపీఐఐసీ తీసుకున్న భూమిసుమారుగా 200ఎకరాలు అందుబాటులో ఉంది. ఇక్కడ ఒకే ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాగా ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ రాని పరిస్థితి. ఇక్కడ భూమి తీసుకున్న రెండు సంస్థలు వెనక్కి వెళ్లాయి. పరిశ్రమలకు అవసరం అయిన మౌలిక వసతులు ఇక్కడ అందుబాటులో లేకపోవడం మరో కారణంగా ఉంది. వైకాపా వచ్చిన తర్వాత ఇక్కడ రూ.నిధులు కూడా వెచ్చించలేదు. ఇక్కడ వాడలో సుమారుగా 3,986 కేఎల్‌డీలు కాగా ప్రస్తుత అవసరాలకు 15 కేఎల్‌డీలు ఉన్నా అన్ని ట్యాంకర్ల ద్వారా కొనాల్సి వస్తోంది. కొందరు సొంత బోర్లు ఏర్పాటు చేసుకోగా తాగడానికి అష్టకష్టాలు పడుతున్నారు.

చెలరేగుతున్న మైనింగ్ మాఫియా

తిరుపతి:అక్రమ మార్గంలో గిరి గీసుకొని చెప్పిన చోటే తవ్వుకోవాలంటే.. అక్రమార్కులు ఆగుతారా? ప్రజాభిప్రాయం సేకరించకుండా గుట్టు చప్పుడు కాకుండా గ్రావెల్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఓజిలి మండలంలోని మాచవరంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. వీటిని కాపాడాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓజిలి మండలం మమ్మాయపాలెం రెవెన్యూ పరిధిలోని మాచవరం గ్రామంలో సర్వే నంబర్ 226లో 136 ఎకరాల ప్రభుత్వ భూమి కొండతో కలుపుకొని ఉంది. 2019లో ప్రజాభిప్రాయం సేకరించకుండా గుట్టుచప్పుడు కాకుండా చెన్నైకి చెందిన స్వామినాథన్ అనే వ్యక్తికి మైనింగ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. సుమారు తొమ్మిది ఎకరాల్లో మాత్రమే తవ్వుకోవాల ని మైనింగ్ అధికారులు హద్దులు చూపారు. సరే అని స్థానిక అధికార పార్టీ నాయకులతో చేతు ఓ కలిసి కొండచుట్టూ తవ్వకాలు చేస్తున్నారు. నాలుగు నెలల నుంచి పక్కనే అదే సర్వే నంబర్‌లో ఉన్న భూమిపై కన్నేసి అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. అడ్డు చెప్పేవాళు లేకపోవడం తో నేటి వరకు దాదాపు 30 ఎకరాల్లో తవ్వేశారు. నిరంతరం టిప్పర్లలో మట్టి తరలించడంతో రోడ్లు పాడవుతున్నాయి. అటవీ అధికారులు, తహసీల్దారుకు విన్నవించుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు తెలుపుతున్నారు.

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబైలో రిజిస్టర్ చేయబడిన కార్యాలయం- 400051.
కార్పొరేట్ కార్యాలయం - ICICI HFC టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (తూర్పు), ముంబై - 400059.

బంగారం వేలం నోటీసు

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ HFC) అని ప్రజలకు విస్తృతంగా తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది.దిగువ ఖాతాలలో బంగారు ఆభరణం(ల) తాకట్టు వేలం వేయాలని నిర్ణయించింది.గడువు ముగిసినవి లేదా డిఫాల్ట్‌లు లేదా మార్జిన్ ఉల్లంఘన కస్టమర్‌లను కలిగి ఉన్నవి.సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/సహ-కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది.రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని (క్రింద పేర్కొన్న) తదుపరి వడ్డీతో కలిపి తిరిగి చెల్లించాలి.వేలం తేదీ వరకు అన్ని ఖర్చులు మరియు యాదృచ్ఛిక ఖర్చులు మొదలైనవి.

రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) తమ ఆభరణం(లు)ను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్న ఆభరణాలను రుణగ్రహీత(లు) తాకట్టు పెట్టిన బేస్ బ్రాంచ్‌ని సందర్శించాలి లేదా సంబంధిత శాఖకు చెందిన నిర్దేశిత అధికారం యొక్క దిగువ పేర్కొన్న నంబర్‌లను సంప్రదించండి. (లు). నిర్ణీత వ్యవధిలోపు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, ఐసిఐసిఐHFC బంగారు ఆభరణాలను (ల) వేలం ద్వారా సాధారణంగా పబ్లిక్/బిడ్డర్‌లకు విక్రయిస్తుంది. వేలం ఆన్‌లైన్‌లో http://gold.samil.in లేదా https://egold.auctiontiger.net ద్వారా మధ్యాహ్నం **12:30** గంటల మధ్య నిర్వహించబడుతుంది. వరకు **3.30** pm. శుక్రవారం **03**, మే **2024**
బ్రాంచ్ - రాజమండ్రి - కాంటాక్ట్ నెం - **9642768626** GL A/c - **120000098193, 120000098227, 120000099040.**
విక్రయం ఐసిఐసిఐ HFC ద్వారా నిర్ధారణకు లోబడి ఉంటుంది మరియు ICICI HFC యొక్క అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది.
వేలం ఆన్‌లైన్‌లో http://gold.samil.in లేదా https://egold.auctiontiger.net ద్వారా నిర్వహించబడుతుంది, ఏదైనా కారణాల వల్ల ఇచ్చిన తేదీలో వేలం పూర్తి కానట్లయితే, దానికి సంబంధించి వేలం ఉంటుంది తదుపరి పని దినాలలో నిర్వహించబడింది. స్థలం లేదా తేదీలో మార్పు, ఏదైనా ఉంటే, మరియు విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు, వివరాలు మా వెబ్‌సైట్ www.icicihfc.com లో నవీకరించబడతాయి. దీనికి సంబంధించి తదుపరి కమ్యూనికేషన్ జారీ చేయబడదు.

Sd/-
తేదీ: **23.04.2024** అధీకృత సంతకం
స్థలం: రాజమండ్రి కోసం, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

హోలహర్వి లో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, హుస్సేన్ మ్మ!

ప్రజా దర్బార్ హోలహర్వి :- హోలహర్విమండల కేంద్రంలో 2023-24 సంవత్సరం లో పదవ తరగతి లో 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించిన హోలహర్వి జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంక్ ర్యాంక్ సాధించిన మార్చినారు గ్రామానికి చెందిన దలవాయి గోవింద కూతురు దలవాయి హుస్సేన్ మ్మ , మొదటి ర్యాంకు సాధించడం గర్వకారణమని ఆ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులుహర్షం వ్యక్తం చేశారు. కనుక ప్రతి విద్యార్థులు కష్టపడి చదువుతే ఆ గ్రామానికి మండలానికి జిల్లాలో రాష్ట్రంలో విద్యార్థులు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని. ఉపాధ్యాయులు కోరారు

ధర జిగేలు... దిగుబడి కుదేలు..

అమరావతి:వరి కోతలు జరిగే సమయంలో సాధారణంగా బస్తా ధాన్యం (76కిలోలు) రూ.1000 మొదలుకుని రూ.1300 దాకా పలికేది. ఈ ఏడాది మాత్రం బస్తా రూ.1500 నుంచి రూ.1800 వరకు లభిస్తోంది. అయినా సాగు లాభదాయకంగా లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం ధరలు బాగున్నప్పటికీ సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ ధరలు పెద్దగా గిట్టుబాటు కావని రైతులు వాపోతున్నారు. తుపాను కారణంగా ఎకరాకు 10 బస్తాలు నష్టపోయినందున కనీసం బస్తా ధర రూ.2500 పలికితేనే కొంత ఊరట కలుగుతుందని వారు చెబుతున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో ఖరీఫ్ సీజన్‌లో సాగు నీటి లభ్యత తగ్గినా రైతులు అష్టకష్టాలు పడి మురుగు కాల్వల్లో నీటిని తోడి పంట కాపాడుకున్నారు. ఈసారి చీడపీడలు తక్కువగా ఉండడంతో పంట ఏపుగా పెరిగింది. దిగుబడులు బాగుంటాయని ఆశిస్తున్న తరుణంలో కోత కోసే దశలో వచ్చిన మిగ్‌జాం తుపాను నిండా ముంచింది. సాగు నీటి తడులు అందించడానికి రైతులు కిలోమీటర్ల కొద్దీ ట్యూబులు పరిచి రూ.వేలు వెచ్చించారు. ఈ క్రమంలో పెట్టుబడులు పెరిగాయి. మిగ్‌జాం తుపానుకు వరద నీటిలో ముంపునకు గురైన పంట నూర్పిళ్లు ఇప్పుడిప్పుడే పూర్తవుతున్నాయి. అంతకుముందు ఎకరా కోత కోయడానికి యంత్రానికి 2గంటల్లోపు సమయం పడుతుండగా ఇప్పుడు 3 నుంచి మూడున్నర గంటలు పడుతోంది. గంటకు యంత్రానికి రూ.2800 అద్దె చెల్లిస్తున్నారు. ఈ రూపంలో ఖర్చు పెరిగింది. మరోవైపు ఎకరాకు తుపాను వల్ల 6 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గుతున్నాయి. యంత్రం పొలంలోకి దిగిన వెంటనే ధాన్యం రాలిపోతోంది. చేతికి వస్తున్న ధాన్యం కూడా నాణ్యత లేకపోవడంతో డిమాండ్ ఉన్నా ఆశించిన ధర లభించడం లేదు. నాణ్యత లేనందున రైతులు కూడా ధర వద్ద గట్టిగా నిలబడలేని దుస్థితి. ఒకవైపు కోత ఖర్చు రూ.5వేల వరకు అదనంగా పెరగ్గా దిగుబడులు తగ్గి రూ.15వేల వరకు ఎకరాకు నష్టపోతున్నారు. మొత్తంగా ఎకరాకు రూ.20వేల ఆదాయాన్ని కోల్పోతున్నారు. దీంతో సొంత రైతులకు పెట్టుబడులు వస్తుండగా కౌలు రైతులకు నష్టాలు మిగులుతున్నాయి. సాధారణంగా పాత ధాన్యం నిల్వలు కొత్త పంట వచ్చిన తర్వాత కొంతకాలం వరకు ఉండడం పరిపాటి. ఈ ఏడాది పాతనిల్వలు పూర్తిగా వినియోగమయ్యాయి. ఈ పరిణామం కొత్త పంటకు గిరాకీ సృష్టించింది. ఫలితంగా డిసెంబరు మాసంలో మొదలైన కొత్త ధాన్యానికి మెరుగైన ధర లభించింది. ఏటా యంత్రాలతో కోసిన వెంటనే కొత్త ధాన్యానికి రూ.1200-1300 ధర వచ్చేది. ఈ ఏడాది మాత్రం రూ.1800 వరకు వచ్చింది. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీ ఆయకట్టు పరిధిలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నల్గొండ జిల్లాల్లో వరి సాగు నిలిచిపోవడం దీనికి కారణం.మిగ్‌జాం తుపానుకు చాలాచోట్ల వరి పంట నష్టపోయి ధాన్యం దిగుబడులు పడిపోవడంతో ధాన్యానికి కొరత ఏర్పడవచ్చున్న అంచనాలు మార్కెట్‌ను పెరిగేలా చేశాయి.

డిజిటల్ మీటర్ మాకొద్దు


BILL AMT 92874.00
ARREARS 0.00
TOTAL DUE 92866.00
AGL Demand 0.00
ACD Amount 0.00
DueDate/Arr.Pending 20/Jan/2024
DISCONNECTION DATE 05/Feb/2024
LAST PAID :49710.00 on 29 12 23
SD Available 240883.00
Make Digitalpayment using Web/Mo

వేమూరు:వేమూరులోని లక్ష్మీగణపతి బియ్యం మిల్లులో గత నెల 27న (కె.వి.ఎ.హెచ్) డిజిటల్ మీటరు అమర్చారు. ఈనెల 4న మీటరు రీడింగ్ తీస్తే 10,167యూనిట్లు వినియోగించినట్లు చూపుతూ రూ.91వేలు బిల్లు వచ్చింది. వాస్తవానికి డిజటల్ మీటరు అమర్చక ముందు రూ. 40 వేల నుంచి రూ. 45వేలు బిల్లు వచ్చేది. అయిదు రోజుల వాడకానికే బిల్లు రెట్టింపు కావడంతో సంబంధిత బియ్యం మిల్లు యజమాని బెంబేలెత్తిపోతున్నారు. ఇదే పరిస్థితి మరికొందరు ఎదుర్కొంటున్నారు. వేమూరు ఉప కేంద్రం పరిధిలోని మూడు బియ్యం మిల్లులకు విద్యుత్తు శాఖ ఆదేశాల ప్రకారం నెల రోజుల క్రితం డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశారు. ఆ మిల్లులకు గతంలో కె.డబ్ల్యూ.హెచ్ మీటర్లు ఉండేవి. మిల్లుల విద్యుత్తు వాడకం లోడును బట్టి కెపాసిటర్లు ఉన్నాయి. దీంతో విద్యుత్తు వాడకాన్ని బట్టి కాస్త అటు ఇటుగా బిల్లులు వచ్చేవి. వాస్తవానికి ఆయా మిల్లుల వద్ద కె.డబ్ల్యూ.హెచ్ మీటర్లతో పాటు, ఇటీవల అమర్చిన కె.వి.ఎ.హెచ్. డిజిటల్ మీటర్లు ఉన్నాయి.అయితే ప్రతి మిల్లుకు ప్రత్యేకంగా విద్యుత్తు నియంత్రిక ఉంది. మిల్లు నడవకపోయినా నియంత్రిక తీసుకునే సరఫరాను బట్టి మీటర్‌లో రీడింగ్ నమోదవుతుంది.

టిడిపి కంచుకోట కొండుగేని వీధి నుంచి వైఎస్సార్సీపీలో చేరిక

కోసిగి ప్రజా దర్బార్: మేజర్ గ్రామ పంచాయతీ కోసిగి నందు తెలుగుదేశం పార్టీ కంచుకోట 2వ వార్డు కొండుగేని వీధి నుంచి నాగరాజు, వీరేష్, కోసిగయ్యతో పాటు దాదాపు 20 కుటుంబాలు మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి, యంపిపి ఈరన్న అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి సోమవారం రాత్రి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీ లో చేరారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత దశాబ్దల కాలంగా మా కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగలేదని, మేము గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే పార్టీలకు అతీతంగా మంచినీటి పైపు లైన్ ద్వారా కోళాయిలు, సిసి రోడ్లు వేయడం జరిగిందని, అభివృద్ధికి బాటలు వైఎస్సార్సీపీతోనే సాధ్యమని పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రతాప్ పాల్గొన్నారు. అనంతరం పార్టీలో నర్సన్న, వీరేష్,అలుకూరయ్య,నర్సిరెడ్డి,పెద్ద హంపయ్య,చిన్న హంపయ్య, వీరేష్,తిక్కయ్య, కోసిగయ్య,వీరేష్ తదితరులు చేరారు.

పాణ్యం వైసీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి

పాణ్యం/కల్లూరు ౹ ప్రజా దర్బార్ ఏప్రిల్ 22: వైఎస్సారిసీపీ పాణ్యం నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సోమవారం నామినేషన్‌లు దాఖలు చేయనున్నారు. నామినేషన్ వేసేందుకు కల్లూరులోని ఎమ్మెల్యే స్వగృహం నుంచి ర్యాలీగా బయలు దేరి కలెక్టరేట్‌కు చేరుకుంటారు. జేసీ కార్యాలయంలో ఆర్ఓ జేసీ నారపురెడ్డి మౌర్యకు నామినేషన్ పత్రాలు అందించనున్నారు. నామినేషన్ అనంతరం కర్నూలులోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో హ్యాంగ్ అవుట్ హోటల్ వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా.. పాణ్యం నియోజకవర్గ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తొమ్మిదో సారి నామినేషన్ వేయనుండటం విశేషం. 1985లో ఆయన ఇదే నియోజకవర్గం నుంచి మొదటి సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు

పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జోరుగా సాగిన ఎన్నికల ప్రచారం

YSRCP
YSRCP
hmtv
OPPO F21s Pro

కోడుమూరు ప్రజా దర్బార్ ఏప్రిల్ 22: కోడుమూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేపట్టారు. ప్రచారంలో భాగంగా కోడుమూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సతీమణి డాక్టర్ స్టెల్లా సోమవారం ప్రతి ఇంటింటి వెళ్లి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ స్టెల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల తో ప్రతి ఇంట్లోనూ లబ్ధిదారులు ఉన్నారని ప్రతి ఇంటికి వెళ్ళగానే జగనన్న ప్రభుత్వంలో మేము లబ్ది పొందామని మళ్లీ మాకు సీఎం జగన్మోహన్ రెడ్డి కావాలని తెలిపారని ఆమె అన్నారు. ప్రచారంలో భాగంగా కోడుమూరు పట్టణంలోని సుందరయ్య నగర్ మహాలక్ష్మి నగర్లో ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని కోడుమూరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బి వై రామయ్య అత్యధిక మెజార్టీతో తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, ప్రవీణ్ కుమార్, సింగల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, తేనేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాజిద్ అలీ, ఎంపిటిసి మక్బూల్, హర్ష ముస్లిం యూత్ ప్రెసిడెంట్ షాషావలి, షేక్షావలి, గద్వాల్ రఫిక్, మాజీఎంపీటీసీ లింగన్న, ఈరన్న, విష్ణు, బోయ హనుమంతు, దొర మధు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వైసీపీ పార్టీలో జాయిన్

గూడూరు (మండలం)ప్రజాదర్బార్ ఏప్రిల్ 22:గూడూరు మండలము మునగాల (గ్రామం) గ్రామ ప్రజలు వైసీపీ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మునగాల మాజీ ఎంపీపీ సత్య రెడ్డి మునగాల సర్పంచ్ గోపాల్ మునగాల రామాంజనేయులు సంక్షేమంలో 30 కుటుంబాలు వైసీపీ పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది

నామినేషన్ కార్యక్రమం

పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలి

పచ్చారపల్లి రాఘవేంద్ర రెడ్డి ప్రజా దర్బార్ హోలహర్వి మండల :- ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆలూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుసినే విరుపాక్షి నామినేషన్ కార్యక్రమం 23-04-2024 మంగళవారం సమయం 09:00 గంటలకు ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో సాయిబాబా దేవాలయం నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు భారీ ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు అని పచ్చారపల్లి రాఘవేంద్ర రెడ్డి అన్నారు.జననేత బుసినే విరుపాక్షి నామినేషన్ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఆరు మండలాల కన్వీనర్లు, కో కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, సొసైటీ చైర్మన్లు, కెడిసిసి డైరెక్టర్లు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు,జేసిఎస్ మండల ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, విద్యా కమిటీ చైర్మన్లు, బూత్ కమిటీ మెంబర్లు, నీటి సంఘం అధ్యక్షులు, రైతు సంఘం అధ్యక్షులు, గృహ సారధులు, పార్టీ అనుబంధ విభాగాలు,

వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు,యువత మీడియా ప్రతినిధులు, బుసినే విరుపాక్షి ని ప్రేమించే ప్రతి గుండె, పెద్ద ఎత్తున తరలివచ్చి బుసినే విరుపాక్షి ని ఆశీర్వదించి ఆశీస్సులు ఇవ్వాలని, నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానిస్తున్నాము తెలిపారు.

కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా

రెండో దఫా నామినేషన్ దాఖలు చేసిన బస్తిపాటి

కర్నూలు ప్రజా దర్బార్ ఏప్రిల్ 22 : -.ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా రెండో దఫా నామినేషన్ దాఖలు చేశారు.కర్నూలు కలెక్టర్ట్ లోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సృజనకు రెండు, మూడు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.. ఈ సంధర్బంగా నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి పార్లమెంట్ స్థానంతో పాట్ 7 అసెంబ్లీ స్థానాలను భారీ మెజార్టీ తో గెలవబోతున్నామని తెలిపారు.. రాక్షస పాలన సాగిస్తున్న జగన్ కు మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రావనకాష్టం చేస్తాడని ఆరోపించారు..జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ప్రతి సారి 130 సార్లు బట్టన్ నొక్కాను అని చెబుతున్న జగన్ కు .ఎన్నికల్లో అందరూ ఒక్కసారి సైకిల్ బట్టన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపాలన్నారు.. సొంత కుటుంబాన్ని పాలించలేని జగన్ కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని ఆరోపించారు.. సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వెయ్యొద్దని ప్రచారం చేస్తుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శనమని

విమర్శించారు.. ఇక కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఎంపీ తో పాటు 7 ఎం.ఎల్.ఏ స్థానాలను గెలిపిస్తే అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తామని నాగరాజు.తెలిపారు.. అంతకు ముందు జిల్లాటిడిపి కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు నిర్వహించిన.భారీ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎం.ఎల్.సి బీ.టి నాయుడు, కర్నూలు , పత్తికొండ టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు టీ.జి భరత్, కే.ఈ శ్యామ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు..

భరోసా కల్పిస్తాం-

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ గారు.

జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు

కర్నూలు ప్రజా ధర్బార్ ఏప్రిల్ 22 : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూల్ జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ . సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ , తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ గల్ ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు , పత్తికొండ సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన "సశస్త్ర సీమా బల్" సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు పోలీసుస్టేషన్ పరిధిలోని గోల్లలదొడ్డి గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు సిఐ మన్సురుద్దీన్ , కోడుమూరు ఎస్సై బాలనరసింహులు, గుడూరు ఎస్సై హనుమంతయ్య, బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి పాల్గొన్నారు. క్రిష్ణగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని చెరుకులపాడు , ఆగావలి , పోతుగల్లు, మన్నెమ కుంట, ఎచ్ . ఎర్రగుడి, రామక్రిష్ణ పురం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి, వెల్దుర్తి ఎస్సై ఎమ్ . చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గూడూరు మండలం మునుగాల గ్రామం

వైఎస్ఆర్ నుండి టీడీపీ లో చేరిన 50కుటుంబాలు

గూడూరు (ప్రజాదర్బార్) ఏప్రిల్ 22 గూడూరు మండలము మునగాల గ్రామానికి 150 మంది వైసిపి నుంచి టీడీపీ లోకి 50 కుటుంబాలు చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు నియోజకవర్గ సీనియర్ నాయకులు డీ.విష్ణువర్ధన్ రెడ్డి అనంతరం కొడుమూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బొగ్గుల దస్తగిరి గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపిస్తామని మాటిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మద్దిలేటీ డీలర్,సేద్రేకే,రాజు, చిన్న మనెప్ప,సురేష్,తిక్కయ్య,పెద్ద మద్దిలేటి,అబ్రహం,మునప్పా,చిన్న మద్దిలేటి,చిన్న,నరసింహులు,రాజు,అశోక్,రాముడు,దానిమోలు,పెద్ద తిక్కయ్యా,బుడ్డేలు,ఆనంద్, జేనిష్,మహేష్,రాహుల్,చిన్న,అశోక్, రాజశేఖర్,మునెప్ప,రాముడు,మధు,పెద్ద మధు, నత్త నెలు,రంగయ్య,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

క్రికెట్ బెట్టింగ్ పాల్పడిన 4 గురు అరెస్టు...

AP
POLICE
vivo V23 Pro

కర్నూలు/ ఆదోని ఏప్రిల్ 22 : కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు ఆదోని డిఎస్పి శివ నారాయణ స్వామి పర్యవేక్షణలో ఆదోని త్రీ టౌన్ సిఐ పి. నరసింహరాజు , సిబ్బంది బృందంగా ఏర్పడి ఐపియల్ 2024 సందర్భంగా రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఆదోని టౌన్ బైపాస్ రోడ్డు దగ్గరలో కల్వరి కొండ దగ్గర క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 4 గురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 2 లక్షల 5 వేల నగదు, 4 సెల్ ఫోన్లు మరియు 50 లీటర్ల నాటు సారాయి ని సీజ్ చేయడమైనది.

ఏరిగేరి మరియు తోవి గ్రామలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు

కౌతాళం ఏప్రిల్ 22 ఇంటింటా ప్రచారంలో భాగంగా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య గారు కుమారుడు సతీష్ నాయుడు,సురేష్ నాయుడు కూటమి అభ్యర్థి సోదరుడు రామకృష్ణ రెడ్డి సోమవారం రోజున ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎరిగెరి మరియు తోవి గ్రామాల నందు ప్రతి ఇంటికి వెళ్తూ జగన్ ప్రభుత్వ వైఫల్యాలు వివరిస్తూ,బాబు గత అధికారంలోనున్నప్పుడు చేపట్టిన పథకాలు,అభివృద్ధి,మహిళ భద్రత, పేదరిక నిర్మూలనకు చేసిన కృషి, మరియు ఇప్పుడు చేపడుతున్న బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఆడపడుచుకు తెలియజేయడం జరిగినది.అదేవిధంగా బాబు గురించి విశేష స్పందన లభిస్తోందని ప్రజల నుంచి అని కొనియాడారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు కురువ వీరేష్, రామలింగ, బసవరాజ్, రామాంజనేయులు, శ్రీరాములు, గిడ్డయ్య, అంజి,శంకర్,మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీ కి కర్నూల్ జిల్లా మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ వారి పూర్తి మద్దతు తెలిపారు. మరియు వైయస్సార్సీపీకి యునాని డాక్టర్స్ సంపూర్ణ మద్దతు....

2024.04.21 16:18

కర్నూల్ ప్రజా దర్బార్ ఏప్రిల్ 22 : కర్నూలు జిల్లా మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ కర్నూలు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏ ఎం డి. ఇంతియాజ్ సమక్షంలో వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రమేష్ బాబు తో పాటు సుమారు 100 మంది తో వైఎస్ఆర్సీపీ లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తనకు మద్దతుగా నిలుస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇంతియాజ్ ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమణుల శ్రేయోభిలాషి వైసిపి నాయకులు ముస్తఫా పాల్గొన్నారు. కర్నూల్ నగరంలోని యునాని డాక్టర్స్ నేడు కర్నూలు నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిని వారి కార్యాలయం నందు కలిసి వారికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది.

సంగాలలో ప్రతి ఇంటికి తెలుగుదేశం కార్య క్రమంలో పాల్గొన్న బొగ్గుల దస్తగిరి

ప్రజా దర్బార్ న్యూస్ సి. బెలగల్ సంగాల గ్రామంలో కోడుమూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు డీ.విష్ణువర్ధన్ రెడ్డిఆదేశానుసారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కోడుమూరు నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గారు.విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలు ప్రజలకి వివరించి.అనంతరం నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కర పత్రం అందజేశారు.బాబు సూపర్ సిక్స్ పథకాలు1) యువతకు 20 లక్షల అవకాశాలు లేదా నెలకు రూ,3000 నిరుద్యోగ భృతి.2) స్కూల్ వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15000 ఆర్థిక సహాయం.3) ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం.4) ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ.

చెత్త సమస్యకు పరిష్కారం

గోదావరిఖని : గత దశాబ్దకాలంగా రామగుండం నగరపాలిక ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డు సమస్యకు మోక్షం లభించింది. డంపింగ్ యార్డు కోసం స్థలం కేటాయించాలంటూ గత దశాబ్దకాలంగా రెవెన్యూ అధికారులను నగరపాలక అధికారులు కోరుతూనే ఉన్నారు. పీకే రామయ్య కాలనీ సమీపంలో రామునిగుండాల గుట్ట వద్ద డంపింగ్ యార్డు కోసం రెవెన్యూ అధికారులు స్థలాన్ని చూపించగా స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తమయ్యాయి. లక్ష్మీపురం సమీపంలోని ఖాళీ స్థలంలోకి నగరపాలిక చెత్తను తరలిస్తుండగా స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో మానేశారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం రామగుండంలో డంపింగ్ యార్డుతో పాటు చెత్త నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోగా స్థానికుల నుంచి తీవ్రస్థాయిలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అధికారికంగా సింగరేణి యాజమాన్యం స్థలాన్ని అప్పగించకపోయినా సుందిళ్ల సమీపంలోని సింగరేణి స్థలాన్ని నగరపాలిక డంపింగ్ యార్డుగా ఉపయోగిస్తూ వచ్చింది. అధికారికంగా అప్పగిస్తే డంపింగ్ యార్డును అభివృద్ధి చేయడంతో పాటు చెత్త నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని నగరపాలక అధికారులు పలుమార్లు కోరినా స్పందన రాలేదు. సుమారు రెండేళ్ల క్రితం ఉపరితల గని విస్తరణలో భాగంగా డంపింగ్ యార్డుగా వాడుకుంటున్న స్థలాన్ని సైతం సింగరేణి స్వాధీనం చేసుకుంది. ఇక అప్పటి నుంచి బల్దియాకు డంపింగ్ యార్డు సమస్య తలనొప్పిగా మారింది. ఎట్టకేలకు రెవెన్యూ, సింగరేణి సమన్వయంతో సుందిళ్ల సమీపంలో అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. సంబంధిత స్థలాన్ని అధికారికంగా అప్పగించాల్సి ఉండగా నాలుగైదు రోజులుగా నగరంలోని చెత్తను అక్కడికే తరలిస్తున్నారు. గత రెండేళ్లుగా నగరంలోని చెత్తను తరలించేందుకు స్థలం లేదు. ఎక్కడైనా ఖాళీ స్థలం కనిపిస్తే నగరంలోని చెత్తను సిబ్బంది అక్కడికి తరలించేవారు. స్థానికులనుంచి వ్యతిరేకతలు రావడం... గోదావరి ఒడ్డున నివాసాలు లేకపోవడంతో నదీ తీరం వద్దకు చెత్తను తరలించారు. దీంతో పవిత్ర గోదావరి నది కలుషితం కావడంతో పాటు పుణ్యస్నానాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బంది పడేవారు. ఓ వైపున హిందూ శ్మశానవాటిక, మరో వైపు సమ్మక్క సారలమ్మ జాతర స్థలం ఉండటంతో స్థానికులకు ఇబ్బందులు తప్పలేదు. చెత్తను కాల్చివేయడంతో వ్యాపించే పొగతో రాజీవ్ రహదారిపై వెళ్లే వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో గోదావరి ఒడ్డున చెత్త వేయవద్దంటూ పర్యావరణ ప్రేమికులు, వివిధ సంఘాల నాయకులు నిరసనలు వ్యక్తం చేయడంతో పాటు ఉన్నతాధికారులకు నివేదించారు. ప్రస్తుతం సుందిల్ల సమీపంలో సింగరేణి యాజమాన్యం డంపింగ్ యార్డు కోసం అయిదు ఎకరాల స్థలం కేటాయించగా గోదావరి సమీపంలో మరో అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయించనున్నట్లు సమాచారం.

జలాశయ మరమ్మతు.. ఉపాధి గల్లంతు

మంథని :కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద లక్ష్మి, సుందిళ్ల వద్ద పార్వతీ బ్యారేజీలు నిర్మించారు. రెండు జలాశయాల్లో చేపల వేటపై ఆధారపడి స్థానికంగా వందలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. గతంలో ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు బ్యారేజీల నిర్మాణం తర్వాత స్వగ్రామాలకు చేరుకొని చేపల వేటతో జీవిస్తున్నారు. కొద్ది నెలల కిందట బ్యారేజీ నిర్మాణ లోపాలు వెలుగుచూశాయి. దీంతో మరమ్మతులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బ్యారేజీలోని నీటిని ఖాళీ చేస్తున్నారు. దీంతో వీటిపై ఆధారపడిన గంగపుత్రులు, ముదిరాజ్ వర్గీయులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మేడిగడ్డను సందర్శించే రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ ఉపాధికి చొరవ చూపాలని వారు కోరుతున్నారు. మంథని మండలం సిరిపురం వద్ద గోదావరిపై నిర్మించిన పార్వతి(సుందిళ్ల) బ్యారేజీపై ఆధారపడి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని బెస్తపల్లి, సింగిరెడ్డిపల్లి, ముస్త్యాల, సుందిళ్ల, జనగామ, బెజ్జాల, ముద్దులపల్లి, కుందారం, శెట్‌పల్లి గ్రామాలకు చెందిన 500 మందికి పైగా మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారు. బ్యారేజీలో చేపల వేటతో రోజుకు రూ.500 నుంచి రూ.1000 వరకు ఆదాయం వస్తోందని వారు చెబుతున్నారు. ఒక్కో మత్స్యకారుడికి రోజూ 8 నుంచి 10 కిలోల చేపలు లభ్యమవుతున్నా యి. ఇక్కడి మత్స్యకారులు గతంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో చేపలు పట్టేవారు. స్థానికంగా సరిపడా పని లేక చాలా మంది ముంబయి, పుణే నగరాలతో పాటు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లేవారు. సుందిళ్ల బ్యారేజీ నిర్మాణం తర్వాత వారంతా తిరిగి స్వగ్రామాలకు చేరుకొని చేపల వేటతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. కాగా బ్యారేజీ మరమ్మతుల కోసం కొద్ది రోజులుగా నీటిని దిగువకు వదులుతున్నారు. అన్ని గేట్లను ఎత్తడంతో చేపలు కొట్టుకుపోతున్నాయని, దీంతో జీవనోపాధి కరవై రోడ్డున పడాల్సి వస్తోందని వారు ఆవేదన చెందుతున్నారు. 14 ఏళ్లుగా గోదావరిలో చేపల వేట ఆధారంగా కుటుంబాన్ని పోషిస్తున్నాను. మరమ్మతు పేరుతో బ్యారేజీలోని మొత్తం నీటిని దిగువకు వదులుతున్నారు. అధికారులు గేట్లను ఎక్కువ ఎత్తుకు ఎత్తకుండా చర్యలు తీసుకోవాలి. నీటిని నెమ్మదిగా వదిలితే గుంటల్లో చేపలు మాకు దొరుకుతాయి. వచ్చే వానాకాలం సీజన్ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం లేనందున మాకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. స్వగ్రామంలో పని లేక గతంలో గల్ఫ్ వెళ్లి దాదాపు పదేళ్లు అక్కడే ఉన్నాను. ఇక్కడ బ్యారేజీలు నిర్మించడంతో గల్ఫ్ నుంచి వచ్చి చేపల వేటతో జీవనం సాగిస్తున్నాను. జలాశయం నీటిని పూర్తిగా కిందికి వదిలితే ఆర్థికంగా చితికిపోతాం. బ్యారేజీలో చేపల వేట తప్ప మరో ఆధారం లేదు. మళ్లీ గల్ఫ్ వీసా కావాలంటే రూ.లక్ష వరకు అవసరం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.

బారులు తీరిన ఆశావహులు

పెద్దపల్లి: : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం మొదటి రోజు వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆశావహులు బారులు తీరారు. ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా చేపట్టిన గ్రామ/వార్డు సభలకు ఉదయం నుంచే అధిక సంఖ్యలో వచ్చారు. జిల్లాలోని 14 మండలాలు, రామగుండం నగరపాలక సంస్థ, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ పురపాలక సంఘాల పరిధిలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. వంద కుటుంబాలకు ఒకటి చొప్పున కౌంటర్ ఏర్పాటు చేశారు. సరిపడా దరఖాప్రజా పాలన గ్రామ సభల్లో వెల్లువెత్తిన దరఖాస్తులుస్తు పత్రాలు అందుబాటులో లేక కొంతమేర ఇబ్బందులు ఎదురయ్యాయి. చాలా చోట్ల జిరాక్సు కేంద్రాలకు పరుగు పెట్టడం కనిపించింది. దరఖాస్తు విధానంపై అవగాహన లేక నిరక్షరాస్యులు ఆందోళన చెందారు. జిల్లాలో 266 పంచాయతీలు, 4 పురపాలికల్లో మొత్తం 43 బృందాల ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీల్లో 49, రామగుండంలో 8, పెద్దపల్లిలో 6, మంథనిలో 2, సుల్తానాబాద్‌లో 1 చొప్పున తొలి రోజు సభలు నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డులు, ధరణి రెవెన్యూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించకున్నా చాలా మంది ఆశావహులు తరలివచ్చారు. దీంతో గ్రామసభల్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయగా చాలా మంది రేషన్‌కార్డు కోసం తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకున్నారు. కొందరు విద్యుత్తు కనెక్షనుకూ అర్జీలు పెట్టుకున్నారు. వీటిని ఆయా శాఖలకు పంపించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఫారంలో 4 పేజీలుండగా ఎక్కడా లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతా నంబరు ప్రస్తావించలేదు. దీంతో చాలా మంది నగదు సాయాన్ని ఎక్కడ జమ చేస్తారు? వాటి వివరాలు ఇంకెప్పుడు తీసుకుంటారు? అని అయోమయానికి గురయ్యారు. ఈ విషయమై అధికారుల వద్ద ప్రస్తావించారు. గృహజ్యోతి పథకంలో యజమాని పేరు విషయంలోనూ చాలా మంది తర్జనభర్జన పడటం కనిపించింది. గ్యాస్ కనెక్షన్ల విషయానికొస్తే ఒకే ఇంట్లో వివిధ కంపెనీలకు చెందిన కనెక్షన్లు ఒకటి కంటే ఎక్కువే ఉన్నాయి.

ఒకవేళ అన్ని కనెక్షన్ల నంబర్లు, వివరాలు ఇస్తే ఒక దానికి రాయితీ వచ్చి మిగిలిన వాటికి రాదేమోనన్న ఆందోళన వ్యక్తమైంది.ఒక ఇంట్లో రెండు కంటే ఎక్కువ విద్యుత్తు కనెక్షన్లే ఉన్నాయి. కొన్ని ఇళ్లలో అద్దెకుంటున్న వారూ ఉన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగానికి రాయితీ ఇందులో ఏ కనెక్షనుకు వర్తిస్తుంది? అంటూ అధికారులను ప్రశ్నించడం కనిపించింది. రైతుభరోసా కింద పెట్టుబడి సాయం కోసం పట్టాదారు పాసుపుస్తకం వివరాలు, విస్తీర్ణం నమోదు చేయాల్సి ఉంది. ఇప్పటికే రైతుబంధు సాయం పొందుతున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలా? వద్దా? అనే విషయమై స్పష్టత లేకపోవడంతో అధికారులను సంప్రదించినా సమాధానం కరవైంది. వివిధ సంక్షేమ పథకాలపై ఆశతో దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు పోటీ పడ్డారు. అయిదు పథకాలకు సంబంధించి బ్యాంకు ఖాతా జిరాక్సు ప్రతి జత చేయాలని ఎక్కడా పేర్కొనకున్నా చాలా మంది ఆధార్, రేషన్ కార్డుతో పాటు జత చేశారు.

కాలువ నీరు.. సాగుకు దన్ను

జగిత్యాల వ్యవసాయం: ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత యాసంగిలో రైతులు వరిని ప్రధాన పంటగా పండిస్తుండగా ప్రధాన ప్రాజెక్టుల నుంచి ఆయకట్టుకు నీటి విడుదలతో పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతున్నట్లు వ్యవసాయశాఖ తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. శ్రీరామసాగర్, మధ్యమానేరు, దిగువ మానేరు తదితర జలాశయాల నుంచి ఆయకట్టుకు ఇటీవల నీటిని వదలగా వరదకాలువలోనూ నిల్వ చేస్తుండటం పంటల సాగుకు ప్రధాన ఆదరువుగా మారింది. మరోవైపు మండలాల్లో సగటు భూగర్భ జలమట్టం 1.71 మీటర్ల నుంచి 4.29 మీటర్ల వరకుండటం పంటల సాగుకు కలిసివస్తోంది. కరీంనగర్ జిల్లాలో అన్ని పంటల సాధారణ సాగు 2.46 లక్షల ఎకరాలుగా అంచనా వేయగా ఇప్పటివరకు 25 వేల ఎకరాల్లో పంటలను విత్తుకున్నారు. పెద్దపల్లిలో 1.83 లక్షల ఎకరాల సాధారణ సాగుకుగాను 13 వేల ఎకరాల్లో పంటలను విత్తుకున్నారు. జగిత్యాల జిల్లాలో 2.81 లక్షల ఎకరాల సాధారణ సాగుకు 47 వేల ఎకరాల్లో, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1.31 లక్షల సాధారణ సాగుకుగాను 20 వేల ఎకరాల్లో పంటలు సాగులోకి వచ్చాయి. నాలుగు జిల్లాల్లోనూ 6.48 లక్షల ఎకరాల్లో వరిసాగును అంచనా వేయగా ఇప్పటివరకు 33 వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తిచేశారు. నీటివనరులు సమృద్ధిగా ఉండటంతో ఇంకనూ చాలా గ్రామాల్లో వరినార్లు పోస్తున్నారు. ఫిబ్రవరి మొదటివారం వరకు వరినాట్లకు అవకాశం ఉండటంతో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పెరగనుంది. నేరుగా వెదజల్లి విత్తటం, డ్రమ్‌సీడరు ద్వారా గింజలను నేరుగా విత్తటం తదితర పద్ధతులనూ చాలామంది రైతులు అనుసరిస్తున్నారు. గడచిన వానాకాలంలో 9.65 లక్షల ఎకరాల్లో వరిని సాగుచేయగా ప్రస్తుత యాసంగిలో దాదాపుగా 7.50 లక్షల ఎకరాలకు వరిసాగు చేరుకునే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 52 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటివరకు 35 వేల ఎకరాల్లోనే విత్తుకున్నట్లు గుర్తించారు. జనవరి నుంచి నువ్వు పంట సాగుకు అదనుండగా దాదాపుగా 30 వేల ఎకరాల్లో ఈ పంటను పండించనున్నారు. ఇప్పటికే పెసర, మినుము, కూరగాయలు, అలసంద, జొన్న, సజ్జ, వేరుసెనగ, ఆవాలు తదితర పంటలను రైతులు పండిస్తుండగా మరికొన్నింటిని వేసవి పంటలుగా జనవరి నుంచి విత్తుకునే అవకాశముంది. మరోవైపు ఆయిల్‌పామ్ మొక్కల నాటు ఈ సీజన్ చివరిలోపు దాదాపుగా 50 వేల ఎకరాలకు చేరనుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత యాసంగిలో అన్ని రకాల పంటలను రైతులు గరిష్ఠ విస్తీర్ణంలో పండించే అవకాశముందని వ్యవసాయా ధికారులు పేర్కొన్నారు.

పాలనలో రాజకీయ వివక్షకు తావులేదు

ప్రజాపాలన
అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ
28.12.2023 - 06.01.2024

నర్సంపేట: ప్రజాపాలనలో రాజకీయ వివక్షకు తావులేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 1వ వార్డులో అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి. మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, చేయగలిగేది మాత్రమే చెబుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు పర్చడంలో అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, అభ్యర్థుల ఎంపిక చేసే క్రమంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా శాంతియుతంగా లబ్ధిదారుల ఎంపిక కొనసాగించాలని సూచించారు. ప్రభు త్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిమానులు ప్రజలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీ ఓ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, పెండెం లక్ష్మీరామానంద్, దేవోజు తిరుమలసదానందం, గుంటూరుపల్లిలో తహసీల్దార్ విశ్వప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరు చేయిస్తానని ఎవరూ అధైర్య పడొద్దని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొబ్బరోనిపల్లి, బిక్కాజిపల్లి, మదిర, రాజ్యతండా, మైసంపల్లి, ము ద్దునూరు, కేశవాపురం, చంద్రయ్యపల్లి గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. మదిర, రాజ్యతండా, మైసంపల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. ట్రాన్స్‌కో ఎస్ఈ మధుసూదన్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఏఓ దయాకర్, తోకల శ్రీనివాసరెడ్డి, బాబు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రజా పాలనలోనే న్యాయం జరుగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. ఎంపీపీ బాదావత్ విజేందర్, సర్పంచ్ తూటి పావనిరమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజు, మంగీలాల్, పశువైద్యాధికారి మంజీలాల్, డాక్టర్ సరోజ, ఏపీఎం ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఎత్తిపోతల పథకం

మల్లాపూర్, న్యూస్‌టుడే: రెండు వేల ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం చేయాలన్న తలంపుతో మల్లాపూర్ మండలం ఒబులాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సోమేశ్వర ఎత్తిపోతల పథకం అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారింది.ఒబులాపూర్ గ్రామ శివారులో గోదావరి నదిపై 1991లో 2వేల ఎకరాల బీడు భూములకు సాగునీటిని అందించాలన్న లక్ష్యంతో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నాలుగు సంవత్సరాల పాటు సాగునీటిని అందించారు. అనంతరం పథకానికి సంబందించి విద్యుత్తు బకాయిలు భారీగా పేరుకుపోవడంతో పథకం కాస్తా మరుగున పడింది. ఏళ్ల తరబడి పట్టించుకోకపోవడంతో నీటిని ఎత్తిపోసే విద్యుత్తు మోటార్లు చెడిపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. గోదావరి నదికి సమీపంలో ఉన్న రైతులు నదిలో మోటార్లను ఏర్పాటు చేసుకుని కొంతమేర వ్యవసాయం చేసుకుంటుండగా, నదికి దూరంగా ఉన్న భూములు ఏళ్ల తరబడి నిరుపయోగంగానే ఉంటున్నాయి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం స్పందించి ఎత్తిపోతల పథకాలకు మరమ్మతు పనులు చేపట్టి బీడు భూములు సాగులోకి వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం

మేడిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఆరుగ్యారంటీల అమలుకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి, పోరుమల్ల గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పట్టణాల్లో 74,357 నివాసాలకు సంబంధించిన వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. 57 గ్రామపంచాయతీల్లో అన్ని పట్టణాల్లోని అన్నివార్డుల్లో కొనసాగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ వైస్‌ఛైర్మన్ వి.హరిచరణ్ రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, సర్పంచి క్యాతం వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అంకం వినోద, తహసీల్దార్ వసంత, పీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైన తొలిరోజు జిల్లాలో 30,249 దరఖాస్తులు వచ్చాయి. 57 గ్రామపంచాయతీలు, 5పట్టణాల్లో 134వార్డుల్లో సభలు నిర్వహించగా గ్రామాల్లో 20,990 దరఖాస్తులు రాగా, పట్టణ ప్రాంతాల్లో 9259 దరఖాస్తులు వచ్చాయి. మొదటి రోజు గ్రామాల్లో 33,077 నివాసాలు, పట్టణాల్లో 74,357 నివాసాలకు సంబంధించిన వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. 57 గ్రామపంచాయతీల్లో అన్ని పట్టణాల్లోని అన్నివార్డుల్లో కొనసాగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి మున్సిపాలిటీ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ఇందులో దళారుల పాత్ర ఏమాత్రం ఉండవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలకసంఘం అధ్యక్షురాలు సంగి సత్తెమ్మ, ఉపాధ్యక్షులు ఇందారపు రామయ్య, నియోజకవర్గ ప్రజాపాలన కార్యక్రమ అధికారి లక్ష్మీనారాయణ, పురపాలక కార్యక్రమ ఇన్‌ఛార్జి అధికారి రోహిత్, పుర కమిషనర్ సీహెచ్ రమేష్, కౌన్సిలర్లు, అధికారులు,

సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాపాలన సభలకు అవసరమైన భద్రత కల్పించినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గురువారం పలు సభలను పరిశీలిం చారు. సభల వద్ద తాకిడి, రద్దీ లేకుండా చూడాలని ప్రజలు వరుస క్రమంలో ప్రశాంత వాతావరణంలో దరఖాస్తులు చేసుకునే విధంగా సహకరించాలన్నారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఏర్పాట్ల విషయమై అధికారులను అడిగి తెలుసుకోవాలని డీఎస్పీ వెంకటస్వామి, రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్ తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

నల్లగొండ, రామగిరి(నల్లగొండ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు ప్రధాన పాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో, 5వ వార్డు, 21వ వార్డు, తిప్పర్తి మండలం రాయినిగూడెంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అపూర్వరావు పరిశీలించి మాట్లాడారు. ప్రజలందరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. మండలంలో రాయినిగూడెం, అంతయ్యగూడెం, కాశీవారిగూడెం, గంగన్నపాలెం గ్రామాల్లో తొలి రోజు 349 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనిశెట్టి దుప్పలపల్లి, రామలింగాలగూడెం, జంగారెడ్డిగూడెం, మర్రిగూడెం గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నల్లగొండ ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, 5, 12 వార్డుల కౌన్సిలర్లు పున్న గణేష్, ఇబ్రహీం, తిప్పర్తి మండల ప్రత్యేక అధికారి ఎం.భూమన్న, తహసీల్దార్ పద్మ,నరసింహస్వామి, సీఐ రాఘవరావు, ఎస్ఐ ఎన్.ధర్మా, డీఈ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ అదాలత్' తో తక్షణ పరిష్కారం

మురళీనగర్: నిధి ఆప్ కే నిఖత్ (పీఎఫ్ అదాలత్) ద్వారా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం కుదురుతుందని ఈపీఎఫ్ విశాఖ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వి.రామకృష్ణ తెలిపారు. పీఎఫ్ ఖాతాదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిర్లా కూడలి లక్ష్మీ హ్యుందయ్‌లో నిర్వహించిన పీఎఫ్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెలా 27న జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్ర మాన్ని నిర్వహిస్తామన్నారు. ఆ రోజు సెలవు అయితే తర్వాత రోజు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందులో ఖాతాదారులు పీఎఫ్ సంబం ధిత సమస్యలపై దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. వారం రోజుల ముందుగానే వేదిక వివరాలు తెలుపుతామని, విశాఖపట్నం రీజినల్ కార్యాలయం నోటీస్ బోర్డులో వివరాలు ప్రదర్శిస్తామని తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబం ధించి 12 దరఖాస్తులు

రాగా 11 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిం చారు.సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ టి.నాగేశ్వర రావు, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. తదుపరి కార్యక్రమాన్ని జనవరి 27న నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

కేంద్రం దిగి వచ్చే వరకు ఉద్యమం

సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్. నర్సింగరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా డీఆర్ఎం ఆఫీస్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ మన్మథరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను జిందాల్‌కు కట్టబెట్టేందుకు రహస్య ఒప్పందం చేసుకుందన్నారు. బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదని ప్రకటించడాన్ని తప్పుబట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆదినారాయణ, వెంకట సుబ్బయ్య, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి నాగభూషణం, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకటేశ్వర్లు, సీఎఫ్‌టీయూఐకి చెందిన సురేష్‌బాబు, టీఎన్‌టీయూసీ ప్రతినిధి రామ్మోహన్‌రావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి, బొడ్డు కల్యాణరావు, దొమ్మేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు భారీ బైక్ ర్యాలీగా వెళ్లి, సంఘీభావం తెలిపారు. పోరాట కమిటీ నాయకులు అయోధ్యరావ్ డి.ఆదినారాయణ నీరుకొండ రామచంద్రరావు, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు

విశాఖ: జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పోలీసుశాఖ తీసుకున్న చర్యల ఫలితంగా దాదాపు రెండేళ్లుగా కేసులు తగ్గుతూ వస్తున్నాయని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జిల్లా స్థాయి వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డీసీపీలు కె.శ్రీనివాసరావు, పి.వెంకటరత్నం, కె.ఆనంద్ రెడ్డి, ఇతర రెవెన్యూ, జ్యుడీషియల్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సూచనల మేరకు పోలీసు శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలతో ప్రజలు, కళాశాల విద్యార్థుల్లో చైతన్యం వస్తోందన్నారు. వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, పోలీసు శాఖల సహకారంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టినట్లు చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘాతో పాటు పటిష్ట చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నగర పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా

పోలీసింగ్ చేయడానికి చేపట్టాల్సిన విధానాలను వివరించారు.

ఈ ఏడాది కాలంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్‌లపై ఆయా అధికారులతో విశ్లేషించిన ఆయన ఉత్తమ పోలీసింగ్ కోసం వచ్చే సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలను విశదీకరించారు. సమావేశంలో ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ బి.శ్రీనివాసరావు, డీటీసీ జి.సి.రాజారత్నం, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్, డీఈవో కె.చంద్రకళ, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

కదిరి: ప్రభుత్వం గుర్తించిన ప్రదేశాల్లో తప్ప మిగతాచోట్ల ఇసుక తరలింపును జగన్ సర్కార్ నిషేధించింది. వీటిని అడ్డుకునేందుకు ప్రత్యేకంగా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది. ఇదంతా ఒకవైపే. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్నచందంగా అధికార పార్టీ నాయకుల అండతో వాగును తోడేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కొందరు ఇసుకాసురులు. కదిరి మండలం కొండమనాయునిపాళ్లెం వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. సెబ్ అధికారులు, పోలీసులు, నీటిపారుదలశాఖ అధికారులు అడపాదడపా అక్రమార్కులపై కేసులు పెడుతున్నా.. పూర్తిగా ఆపలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

.పదులసంఖ్యలో కూలీలను పెట్టుకుని పట్టపగలే వాగునుంచి ఇసుకను తోడేస్తూ పక్కన నిల్వ ఉంచుతున్నారు. రాత్రివేళల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తూ కాసులు పిండుకుంటున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుందామంటే ఇసుక అందని ద్రాక్షగా మారింది. అదే అధికార పార్టీ నాయకులకు చాలినంత ఇసుక దొరుకుతోంది. యథేచ్ఛగా తోడుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నా.. అడ్డుకునే నాథులే కనిపించడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. వాగు రూపు కోల్పోయేలా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని నీటిపారుదలశాఖ ఏఈ మహేశ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న వారిపై సెబ్ అధికారులతో పాటు కదిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వివరించారు.

ఉపాధి అందనంత తీరాలకు..

బాపట్ల, :సహజసిద్ధంగా ఉన్న 74 కి.మీ. పొడవైన తీర ప్రాంతం జిల్లాకు గొప్ప సహజ వనరు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నా నిధుల కేటాయింపు ఊసే లేదు. జిల్లా అభివృద్ధిలో కీలకమైన పర్యాటక రంగానికి ప్రభుత్వం నుంచి తగిన చేయూత లేక గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. పర్యాటక శాఖ మంత్రి రోజా ఈ ప్రాంతంలో పర్యటించి కొత్త ప్రాజెక్టులు చేపడతామని ప్రకటించి 11 నెలలు కావొస్తున్నా, ఇప్పటి వరకు పనులు మొదలైంది లేదు. మౌలిక వసతుల కల్పనపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదు.పారిశ్రామికంగా జిల్లా ఎంతో వెనుకబడి ఉందనే చెప్పాలి. ఉపాధి కల్పనలో పర్యాటక రంగం కీలకపాత్ర పోషించడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. సూర్యలంకలో సహజ సిద్ధమైన బీచ్ తెలుగు రాష్ట్రాల్లో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. తెలంగాణా రాజధాని హైదరాబాద్ నుంచి వారాంతం, పర్వదినాల్లో వేల మంది పర్యాటకులు తరలివస్తున్నారు. బాపట్ల నియోజకవర్గంలో కొత్త ఓడరేవు, అడవిపల్లెపాలెం, చీరాల నియోజకవర్గంలో వాడరేవు, రామాపురం బీచ్‌లలో పర్యాటకుల సందడి పెరిగింది. ప్రైవేటు రిసార్టులు నూతన సంవత్సరం, పండగలు, వారాంతంలో కిటకిటలాడుతున్నాయి. పర్యాటకుల రద్దీకి తగినట్లుగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. వారాంతంలో గదులు దొరక్క పర్యాటకులకు అవస్థలు తప్పడం లేదు. సూర్యలంక బీచ్ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో రిసార్టులు నిర్మిస్తే పర్యాటకుల నుంచి గొప్ప ఆదరణ లభించి పర్యాటక శాఖకు భారీగా ఆదాయం వచ్చేది. పర్యాటక శాఖకు ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. రూ.వంద కోట్లు కేటాయించి నిర్మించి ఉంటే రెండేళ్ల లోగానే పెట్టుబడి తిరిగి వచ్చేది. ప్రస్తుతం ఉన్న రిసార్ట్స్ ద్వారా ఆదాయం బాగా లభిస్తోంది. దిండి, లంకెవానిదిబ్బ ప్రాంతాల్లో అందమైన మడ అడవులు ఉన్నాయి. ఈ ప్రాంతంతో పాటు సూర్యలంక, పొగురు తీరాన్ని సందర్శించేలా ఆదర్శనగర్, దిండి, లంకెవానిదిబ్బ వద్ద పడవల్లో విహారం ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు ఉన్నా కార్యరూపం దాల్చలేదు. మౌలిక వసతులు కల్పించి సామాన్య, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా కొత్త ప్రాజెక్టులు నిర్మించి ఉంటే పర్యాటకుల సంఖ్య, వచ్చే ఆదాయం రెట్టింపు అయ్యేది. స్థానికంగా వేల మందికి ఉపాధి లభించేది. పర్యాటక రంగం తీర ప్రాంత అభివృద్ధిలో కీలకపాత్ర పోషించేది. సూర్యలంక బీచ్ వద్ద 22 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మూడు, నాలుగు నక్షత్రాల హోటల్, రిసార్టులు నిర్మిస్తామని పర్యాటకశాఖ మంత్రులు హామీ ఇచ్చినా గత నాలుగున్నరేళ్లలో కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులు నిర్మిస్తామని గతేడాది ఫిబ్రవరిలో సూర్యలంకలో పర్యటించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ప్రకటించారు. మరో నెల గడిస్తే ఏడాది పూర్తవుతుంది. ఈ ఏడాది ఒక్క కొత్త ప్రాజెక్టు రాలేదు. శంకుస్థాపన,

ఆకతాయిలు.. మత్తులో దాడులు

అనంత :అనంతలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. మద్యం మత్తులో రాత్రివేళ రోడ్లపై సంచరిస్తూ ప్రజా జీవనానికి ఇబ్బందులు కల్గిస్తున్నారు. శివారు, మారుమూల కాలనీల్లో వాహనాల్లో ఒంటరిగా వెళ్లే వారిపైనా దాడులకు పాల్పడుతున్నారు. రాత్రివేళ ఒంటరిగా సంచరించడానికి జనం భయపడుతున్నారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. అనంతలో యువకులు మద్యం, గంజాయికి అలవాటు పడుతున్నారు. చిన్నవయసులోనే మత్తుకు బానిసలవుతున్నారు. ప్రధానంగా రాత్రివేళ మద్యం, గంజాయి సేవించి కాలనీ వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ, దుర్భాషలాడుతూ స్థానికులకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ఐదు నెలల క్రితం పాతూరు బోయవీధిలో అర్ధరాత్రి ఓ యువకుడు గంజాయి మత్తులో సంచరిస్తూ అటుగా వెళ్లేవారిని అసభ్య పదజాలంతో విసిగించాడు. అదే సమయంలో మద్యం తాగిన వ్యక్తి దారి తప్పి బోయవీధిలోకి వెళ్లాడు. అక్కడే సంచరిస్తున్న యువకుడు అటకాయించి గొడవకు దిగాడు. మత్తులో ఇరువురూ దూషించుకున్నారు. విచక్షణ కోల్పోయిన యువకుడు పగులగొట్టిన బీరు బాటిల్‌తో పొడిచి చంపేశాడు. మండల కేంద్రాల్లో సైతం మత్తులో ఆకతాయిలు వీరంగం చేస్తున్నారు. మద్యం బారిన పడిన కొందరు మైనర్లు దొంగచాటుగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామ, కాలనీ శివారులో చేరి గుంపులుగా చేరి మద్యం తాగుతున్నారు. బహిరంగ ప్రదేశాలు, పొలాల్లో మద్యం సీసాలను పగులగొడుతున్నారు. మత్తులో రోడ్లపై ప్రయాణించే వారిపై గొడవలకు దిగి దాడులు చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు మండల కేంద్రానికి



సమీపంలోని సింగనగుట్ట వద్ద మందుబాబులు కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సుపై రాళ్లు రువ్వారు. బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా, ఇద్దరికి గాయాలయ్యాయి. ఇలాంటి వికృత చేష్టల ధోరణి నెమ్మదిగా గ్రామాలకూ పాకుతోంది. కొందరు ఆకతాయిలు గుంపులుగా ఏర్పడి వీధుల్లో సంచరిస్తూ ఇళ్ల ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్లపైన దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు. వాహనాలనూ చోరీ చేస్తున్నారు. మూడు రోజుల క్రితం నగరంలోని ఆదర్శకాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఇంటి ముందు నిలిపి ఉంచిన స్కార్పియో వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. జీపు టైర్లను చోరీ చేయడానికి వచ్చి గుర్తించారనే కారణంతో దాడికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

అంగన్‌వాడీలపై వివక్ష ఎందుకు?

తెదేపా జిల్లా అధ్యక్షుడు కాలవ

ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్
నిరవధిక సమ్మె
CITU

అనంతపురం 'తమ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలు వేతనం పెంచాం.వైకాపా ప్రభుత్వం కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచింది. ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదు. అంగన్‌వాడీల పట్ల జగన్ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వానికి రాజకీయ సమాధి కట్టాల్సిన అవసరం ఉంది' అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా అనంత కలెక్టరేట్ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. వీరి నిరసనకు కాలవ మద్దతు తెలిపారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం పెంచుతామంటూ ఎన్నికలకు ముందు జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రూ.వెయ్యి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.4 వేలు ఉన్న వేతనాన్ని రెండు దఫాల్లో రూ.10,500 పెంచిందని గుర్తు చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల ప్రయోజనాలకు తగిన చొరవ, చర్య తీసుకుంటామని అన్నారు. వారి సమస్యలపై పార్టీలో చర్చించి మేలైన నిర్ణయం తీసుకుంటామని కాలవ శ్రీనివాసులు అన్నారు. నిరసనలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, ఐద్వా సావిత్రి, సీఐటీయూ నగర కార్యదర్శి ముర్తజావలి, అంగన్‌వాడీల సంఘం నాయకులు జమున, లక్ష్మీనరసమ్మ, నక్షత్ర, భారతి, అరుణ, రుక్మిణి, పాల్గొన్నారు. కలెక్టరేట్ నిరసన శిబిరం వద్దే అంగన్‌వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం.ఆంధ్ర కార్యక్రమానికి పేరడీగా.'ఆడుదాం.. అంగన్‌వాడీ అక్కాచెల్లెమ్మలు' అంటూ కబడ్డీ ఆడారు. కూతగా తమ సమస్యలనే ఎంచుకున్నారు. ఓ అరగంటపాటు ఈ నిరసన ప్రక్రియ సాగింది.

సమయానికి రారు.. సేవలు అందించరు

గుంతకల్లు :గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదు. వంద పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ ఆసుపత్రికి గుంతకల్లు మండలం నుంచే కాక కర్నూలుజిల్లా చిప్పగిరి, మద్దికెర మండలాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తుంటారు. జ్వరం, చిన్న చిన్న వ్యాధులతో వస్తున్న రోగులను వైద్యులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. వైద్యుల తీరుపై రోగులు, వారి సహాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన రంగన్న(50) ఈ నెల 24న గుండెలో నొప్పి రావడంతో నడుచుకుంటూ వెళ్లి ఏరియా ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ లేరు. నర్సు మాత్రమే ఉండటంతో వైద్యం అందించారు. మరో డాక్టర్ వచ్చి వైద్యం అందించే లోపు అతడు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సకాలంలో వైద్యసేవలు అందక ప్రాణాలు పోతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేదు. మొత్తం రెండు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. ఫలితంగా రోగుల బంధువులు బయట కొనుగోలు చేసి తెస్తున్నారు. పాత ఆసుపత్రి భవనంలో మూడు వార్డులు ఉండగా కిటికీలకు డోర్లు సరిగా లేకపోవడంతో దోమలు బెడద విపరీతంగా

ఉందని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు పట్టణంలోని రామిరెడ్డి కాలనీకి చెందిన షహనాబేగం ఈ నెల 23వ తేదీన పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది అనంతపురం వెళ్లాలని రెఫర్ చేశారు. ఆమెను అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవం జరిగింది. తల్లీబిడ్డను అంబులెన్స్ సిబ్బంది ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

ఇకపై 8 వేల మందికి నిత్యాన్నదానం

కాణిపాకం:శ్రీ వరసిద్ధి వినాయకస్వామి భక్తులకు నిత్యం 2,500 మందికి అందిస్తున్న అన్నదానం సంఖ్య ఎనిమిది వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారని ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి తెలిపారు. పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదానం చేసేందుకు అధునాతన వసతులు కల్పించి మరో రెండు నెలల్లో భక్తులకు అందుబాటులో తెస్తామన్నారు. ఆంగ్ల సంవత్సరాదిన భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయంలోనే ప్రముఖులు స్వామివారిని దర్శించుకోవాలన్నారు. లడ్డూ పోటు, 100 గదుల నిర్మాణం పనులు పూర్తయ్యాయని, జనవరిలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 2017లో దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు రద్దు చేశామని పాలక మండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈవో ఎ.వెంకటేశు తెలిపారు. ఉచిత ప్రసాదం పంపిణీకి ఈ నెల 30న ఈవో కార్యాలయంలో ముందస్తు అనుమతులు తీసుకోవాలని వారు కోరారు.

తిరుపతిలో నలుగురికి కొవిడ్

తిరుపతి :తిరుపతిలో నలుగురికి కొవిడ్ బయటపడింది. ర్యాపిడ్ పరీక్షల్లో గుర్తించిన నలుగురి స్వాబ్‌ను ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్విమ్స్‌కు పంపారు. ఇద్దరు రుయా కొవిడ్ వార్డులో చికిత్స పొందుతుండగా.. మరో ఇద్దరు ఇంటివద్దనే ఐసోలేషన్‌లో ఉన్నారు. రుయాలోని బాధితులకు అందుతున్న సేవలను డీఎంహెచ్‌వో యు.శ్రీహరి, రుయా సూపరింటెండెంట్ రవిప్రభు, అసిస్టెంట్ ఆర్ఎంవోలు హరికృష్ణ, రవికుమార్ గురువారం పరిశీలించారు. రుయా ఎంఎం వార్డులో చికిత్స పొందుతున్న వ్యక్తి (45)కి కొవిడ్ అనుమానిత లక్షణాలను గుర్తించి ర్యాపిడ్ కిట్లతో పరీక్షించగా.. పాజిటివ్ రావడంతో ఐడీహెచ్‌లోని కొవిడ్ వార్డుకు మార్చారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే అతను వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన దంపతులు కొన్నేళ్లుగా బెంగళూరులో ఉంటూ.. ఇటీవల తిరుమలలో లగేజీలు మోస్తూ జీవిస్తున్నారు. మహిళ (50)కు కొవిడ్ లక్షణాలు ఉండటంతో గురువారం రుయాకు వచ్చారు. ఈమెకు ర్యాపిడ్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఐడీహెచ్ వార్డుకు పంపారు. అనుమానిత లక్షణాలతో నగరానికి చెందిన ఇద్దరు దంపతులు రుయా ట్రయేజ్‌లో ర్యాపిడ్ పరీక్ష చేసుకోగా నిర్ధారణ అయ్యింది. ఇంట్లో ఐసోలేషన్‌లో ఉంటామని చెప్పి మందులు తీసుకుని వెళ్లారు. జిల్లాలోని బోధనాస్పత్రులు, ఏరియా ఆస్పత్రుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్వాబ్ సేకరణ కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు డీఎంహెచ్‌వో యు.శ్రీహరి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిస్థితులను బట్టి పీహెచ్‌సీలు, ప్రైవేటు పరీక్ష కేంద్రాలకు పరీక్షలకు అనుమతులు ఇస్తామని చెప్పారు.

నిరవధిక సమ్మె హెచ్చరికతో

కంటితుడుపుగా ప్రోత్సాహక నగదు జమ

హిందూపురం: ప్రభుత్వం అందించాల్సిన ప్రోత్సాహక మొత్తం కోసం బైవోల్టిన్ పట్టు రైతులు, రీలర్లు సీఎం కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. ఎంతమొత్తుకున్నా.. ప్రభుత్వం తాత్సారం చేస్తూ వచ్చింది. దీంతో విసిగిపోయిన రైతులు, రీలర్లు ప్రోత్సాహక బకాయి మొత్తం చెల్లిం చేంత వరకు ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని పట్టుగూళ్ల మార్కెట్లు మూసివేసి నిరవధిక బంద్ చేపడతామని ప్రకటించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వం నిరవధిక బంద్‌ను నీరుగార్చేందుకు రైతులకు రెండు పంటలకు, రీలర్లకు 8 నెలల ప్రోత్సాహక మొత్తాన్నిఖాతాల్లో జమ చేసిచేతులు దులుపుకొంది. దీనిపై రైతులు, రీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు అందించాల్సిన మొత్తం రూ.లక్షల్లో బకాయి ఉంటే కంటి తుడుపుగా రూ.5 వేలు, రూ.8 వేలు ఖాతాలో జమచేశారని, ఈ మొత్తం ఎప్పటి నుంచి ఎప్పటివరకు ఎంత మంది రైతులు, రీలర్లకు అందించారు అనే వివరాలు తెలపాలని అధికారులను కోరితే వారి నుంచి స్పష్టమైన సమాధానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెల్లించాల్సిన ప్రోత్సాహక, మల్బరీ మొక్కలు, షెడ్లకు సంబంధించి మొత్తం బకాయి

చెల్లించేంత వరకు చేపడతామని ప్రకటించిన నిరవధిక బంద్ కొనసాగుతుందని తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పట్టుగూళ్ల మార్కెట్ ఆవరణలో జరిగిన రైతులు, రీలర్ల సమావేశంలో సంఘం నాయకులు తీర్మానం చేశారు. బైవోల్టిన్ పట్టుగూళ్లు పండించే రైతులకు ప్రోత్సాహకంగా కిలో గూళ్లకు రూ.50, రీలర్లకు కిలో సిల్క్‌పై రూ.130, చరకా సిల్క్‌కు రూ.30 చొప్పున ప్రోత్సాహక మొత్తాన్ని తెదేపా ప్రభుత్వం అందిస్తూ వచ్చింది. మార్కెట్లో ధరలు హెచ్చు తగ్గులున్నా ఈ ప్రోత్సాహంతో వీరికి ఎంతో ఊరట కలిగేది. 2019 నుంచి రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు (రెండు దఫాలు అడపాదడపా మినహా) ఎలాంటి మొత్తం అందించలేదు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20వేలమంది బైవోల్టిన్ పట్టు రైతులకు 2019 నుంచి ఇప్పటి వరకు రూ.66 కోట్లు, దాదాపు వెయ్యిమంది రీలర్లకు 2019 నుంచి రూ.6 కోట్లు అందించాలి. దీనికి వీరు దాదాపు నాలుగేళ్ల నుంచి పలువిధాలుగా మొరపెట్టుకొన్నా ప్రభుత్వంలో నిన్నటి వరకు ఎలాంటి స్పందన లేదు. నిన్నటి వరకు మంజూరు చేస్తామంటూ కాలయాపన చేస్తూ వచ్చిన ప్రభుత్వం హఠాత్తుగా శుక్రవారం రాత్రి అతి తక్కువ మొత్తం బకాయి ఉన్న రైతులకు రెండు పంటలకు సంబంధించి, రీలర్లకు 8 మాసాల మొత్తం వారి ఖాతాలో జమచేసింది. ఈ మొత్తం ఎప్పటిది అనే విషయాన్ని అధికారులు బహిర్గతం చేయలేకపోతున్నారు. దీనిపై పట్టుపరిశ్రమ సహాయ సంచాలకుడు సురేశ్‌కుమార్‌ని సంప్రదించగా దీనికి సంబంధించి పూర్తి వివరాలు సెలవుల తర్వాత తెలియజేస్తామని తెలిపారు.

బొమ్మనహాళ్ వైకాపా

ఎంపీపీపై సభ్యుల తిరుగుబాటు

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ ఎంపీపీ యు.పద్మ తమకు వద్దంటూ పలువురు వైకాపా ఎంపీటీసీ సభ్యులు తిరుగుబాటు జెండా ఎగురు వేశారు. ఎల్‌బీనగర్‌లోని ఎంపీటీసీ సభ్యురాలు ముల్లంగి నాగమణి స్వగృహంలో ఆదివారం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు ముల్లంగి నాగమణి (ఉప్పరహాళ్), చిక్కణ్ణ (నేమకల్లు), కొత్తూరు తిమ్మప్ప (కొళగానహళ్లి), వెంకటస్వామి (శింగానహళ్లి), బసవరాజు (కురువళ్లి), హనుమేశ్ (బండూరు), బొమ్మనహాళ్, ఉద్దేహాళ్ ఎంపీటీసీ సభ్యులు శివశరణమ్మ, కల్పన భర్తలు యువరాజు స్వామి, కోటిరెడ్డి, గోవిందవాడ-1 ఎంపీటీసీ సభ్యురాలు మఠం ప్రమీల కుమారుడు, ఉంతకల్లు ఎంపీటీసీ సభ్యురాలు వనజాక్షి భర్త, నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీగా పద్మ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు దాటుతున్నా.. మండల పరిషత్తు నిధుల నుంచి తమ గ్రామాల్లో అబివృద్ధి పనులకు నిధులు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎంపీపీ భర్త చంద్రశేఖర్‌రెడ్డి పలు అక్రమాలకు పాల్పడటంతో వైకాపాకు చెడ్డపేరు వస్తుందని ఆరోపించారు. తక్షణమే ఎంపీపీ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి వైకాపా పరువు కాపాడాలని కోరారు. ఈ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా రాయదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డికి లేఖ రూపంలో విన్నవిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు ముల్లంగి నారాయణ స్వామి, శిద్దరాంపురం సర్పంచి ఆంజనేయులు, ముల్లంగి భాస్కర్, దివాకర్, ఖాశీం పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారులు

పట్టింపులేని పాలకులు

సూళ్లూరుపేట: ప్రభుత్వాలు మారుతున్నాయి. నేతలు, అధికారులు వస్తున్నారు.. వెళ్తున్నారు. అయినా పులికాట్ తీర ప్రాంతవాసుల రహదారుల మాత్రం బాగుపడటం లేదు. మిగ్‌జాం తుపానుతో పులికాట్ తీర ప్రాంత రోడ్లు మరింత అధ్వానంగా మారాయి. బస్సులు సైతం గ్రామాలకు వెళ్లక ప్రజా రవాణాకు తీర ప్రాంత వాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల పరిధిలో పులికాట్ తీర ప్రాంత పరిధిలో పలు గ్రామాలకు ర.భ.శాఖ రోడ్లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరచూ వివిధ పద్దుల కింద నిధులు మంజూరు చేస్తున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో నిధులు వెనక్కు వెళ్తున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే లోటుపాట్లను గుర్తించి, వాటిపై సమీక్షలు జరిపి, ప్రభుత్వంలో ఉన్నతస్థాయికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కారించాల్సిన ప్రజాప్రతినిధులు సైతం ఈ విషయంలో చొరవ చూపడం లేదు. పులికాట్ తీరంలో రోడ్డు ఏర్పాటుకు జాతీయ వన్యప్రాణి సంరక్షణ బోర్డు అనుమతులు తీసుకోవాలి. పలుచోట్ల అనుమతుల్లేక పనులు జరగలేదు. దీనిపై వివిధ రాష్ట్రాల నుంచి వినతులు వెళ్లాయి. స్పందించిన కేంద్రం 2016లో వెసులుబాటు ఇచ్చింది. రహదారుల నిర్మాణానికి డిజిటల్ సర్వే చేశాక పనులు చేసుకోవచ్చని ఉత్తర్వులిచ్చింది. దాంతో పులికాట్ తీరంలో రోడ్ల నిర్మాణానికి ర.భ.శాఖ అధికారులు పూనుకుని, డిజిటల్ సర్వే చేపట్టినా పనుల్లో కదలిక లేదు. వన్యప్రాణి విభాగం అడ్డంకితో ర.భ.శాఖ చెందిన 9 చోట్ల 55 కి.మీలు పనులు జరగలేదు. సూళ్లూరుపేట మండలంలోని కొరిడి-పేర్నాడు రోడ్డు ఏర్పాటుకుగాను 16.87 హెక్టార్లకుగాను స్థానిక తహసీల్దార్ 30ఎకరాలు ఎంపిక చేసి, కలెక్టరేట్‌కు ప్రతిపాదనలు పంపారు. అయినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. తుపాను నేపథ్యంలో కొరిడి-పేర్నాడు రోడ్డు దెబ్బతింది. ఈ మార్గంలో 35 రోజులుగా బస్సులు వెళ్లడం లేదు. నిధులు లేవని ర.భ.శాఖ ఇంజినీర్లు ముందుకు కదల్లేదు. కనీసం కలెక్టర్ అయినా విచక్షణాధికారంతో పేర్నాడు రోడ్డుకు కొంతమేర నిధులిచ్చి, బాగుచేస్తే.. 18 గ్రామాలకు ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుంది. అటవీశాఖ భూముల్లో రోడ్డు వేయాలంటే ప్రత్యామ్నాయంగా స్థలాలను చూపి, సంబంధిత శాఖకు అప్పగించాలి. కిలోమీటరు రహదారిని 20 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తే రెండు హెక్టార్ల ప్రత్యామ్నాయ భూమి చూపాలి. కిలోమీటరు రోడ్డు 15 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తే.. 1.5 హెక్టార్ల భూమి అప్పగించాలి. సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాల్లో 90 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి 180 హెక్టార్లు భూములు కేటాయించాల్సి ఉంది. ఇప్పటికీ పలుచోట్ల రెవెన్యూ అధికారులు అటవీశాఖకు ప్రత్యామ్నాయంగా భూములు చూపలేదు.

యథేచ్ఛగా మట్టి, ఇసుక తవ్వకాలు

పెనుగొండ:గోదావరి పరీవాహక ప్రాంతం అక్రమార్కుల చేతిలో బక్కచిక్కుతోంది. అధికారం అండగా కొందరు సహజ వనరుల్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. పెనుగొండ మండలంలో గోదావరి ఏటిగట్టుకు చేర్చి ఉన్న మట్టిని తరలించడం, ఇసుక ర్యాంపునకు అనుమతులు రాకుండానే బాటలు వేయడం స్థానికంగా చర్చకు దారితీసింది. అధికార పార్టీ నేతలు చేస్తున్న ఈ అక్రమాలను చూసి పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. వశిష్ఠ గోదావరి ప్రాంతంలోని సిద్ధాంతం అయ్యప్ప గుడి సమీపంలో ఏటిగట్టు పక్కన బొండు మట్టిని రాత్రి సమయాల్లో 10 మీటర్ల లోతు వరకు తవ్వుతున్నారు. ఇటుక బట్టీలు, ప్రైవేటు లేఅవుట్లకు, డిమాండ్‌ను బట్టి పొరుగు జిల్లాలకూ తరలిస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల కనుసన్నల్లో ఇదంతా సాగుతోంది. ఈ తవ్వకాల కారణంగా వరదల సమయంలో గట్టు బలహీనపడే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా బాటలు.. నడిపూడి ఇసుక ర్యాంపునకు అనుమతులు రాకుండానే బాటలు వేయడం చర్చనీయాంశంగా మారింది. నెల రోజుల కిందట అనుమతులు లేకుండా వారం రోజుల పాటు తవ్వకాలు సాగించారు. అప్పట్లో అక్రమంగా బాటలు వేసి జేపీ కంపెనీ బిల్లులతో స్థానిక ప్రజాప్రతినిధులే ఇసుక దోపిడీకి తెర లేపినట్లు ప్రచారం సాగింది. ఇందులో సుమారు రూ.1.50 కోట్ల వరకు సొమ్ము చేసుకున్నట్లు అంచనా. నరసాపురం ఆర్డీవో అంబరీష్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తవ్వకాలను నిలుపుదల చేయించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారినుంచి సొమ్ము రాబడతామని వెల్లడించినా..

ఆదిశగా ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శ వినిపిస్తోంది. అనుమతులు లేవు.. 'నది పరీవాహక ప్రాంతాల్లో మట్టి, ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు. మట్టి తవ్వకాలు చేస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. ఇసుక ర్యాంపు వద్ద బాటలు వేస్తున్నట్లు సమాచారం లేదు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం' అని పెనుగొండ తహసీల్దారు గురుమూర్తిరెడ్డి తెలిపారు.

పల్లెల్లో అంతర్జాల సేవలకు మంగళం

పెద్దపల్లి:పల్లెల్లో అంతర్జాల సేవలు విస్తరించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన టీ ఫైబర్ విధానం అస్తవ్యస్తంగా మారింది. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా కేబుళ్లను అనుసంధానించారు. ఇంటింటికీ నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్షన్ ఇచ్చేందుకు పంచాయతీ భవనాలపై సౌర విద్యుత్తు ఫలకాలు, ఇతర యంత్రాలను సమకూర్చారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పరికరాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం దృష్టి సారిస్తే పల్లెలకు ఇంటర్నెట్ సౌకర్యం సులభతరం కానుంది. జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ పథకంలో 1034.01 కి.మీ ప్రధాన, 2045.35 కి.మీ పొడవునా నిర్మించిన అంతర్గత పైపులైన్‌లో నెట్ తీగలను అనుసంధానించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో కనెక్షన్ ఇచ్చారు. సాంకేతిక సమస్యతో సేవలు వినియోగించడం లేదు. ప్రత్యామ్నాయంగా ఇతర కనెక్షన్ తీసుకుంటున్నారు. చాలా ఊళ్లకు ఇంటర్నెట్ కేబుళ్లు పూర్తి స్థాయిలో లేవు. ఇరుకుగా ఉన్న పంచాయతీల్లోని పరికరాలు సిబ్బంది విధుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాయి. జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. దెబ్బతిన్న కేబుళ్ల మరమ్మతు మరిచిపోతున్నారు.

సౌర విద్యుత్తు ఫలకలు, ఇతర యంత్రాలపై నిర్వహణపై పంచాయతీలకు సరైన సమాచారం లేక పట్టించుకోవడం లేదు. ప్రయోగాత్మక సేవల్లో లోపాలు తలెత్తడంపై ఉన్నతాధికారులు దృష్టిసారించడం లేదు. టీ ఫైబర్ సేవల పర్యవేక్షణపై ప్రభుత్వ శాఖలకు ఎలాంటి

బాధ్యత లేకపోవడంతో సమస్యగా మారింది. కొత్త ప్రభుత్వం దృష్టి సారిస్తే పల్లెలకు ఇంటర్నెట్ సౌకర్యం సులభతరం కానుంది.

జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ పథకంలో 1034.01కి.మీ ప్రధాన, 2045.35 కి.మీ పొడవునా నిర్మించిన అం తర్గత పైపులైన్‌లో నెట్ తీగలను అనుసంధానించారు.

విద్యుత్తు సెక్షన్ కార్యాలయాల్లో ఇన్‌ఛార్జుల పాలన

అనంతపురం :ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్, ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకొంటున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వారు చెబుతున్న మాటలకు పొంతన లేదు. అనంతపురం, శ్రీసత్యసాయి జల్లాల పరిధిలోని 82 విద్యుత్తు సెక్షన్ కార్యాలయాలున్నాయి. వీటిలో 40 సెక్షన్ కార్యాలయాలకు రెగ్యులర్ ఏఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్)లు లేకపోవటంతో ఉన్న ఏఈ, జూనియర్ ఇంజినీర్ (జేఈ)లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక్కో ఏఈ రెండు సెక్షన్లు పర్యవేక్షిస్తుండటంతో కార్యాలయాల్లో అందుబాటులో ఉండలేని పరిస్థితి నెలకొంది. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో 2015, 2017లో ఇంజినీర్ల భర్తీకి ఎస్పీడీసీఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. 54 మందిని నియమించారు. అప్పటి నుంచి ఏఈల నోటిఫికేషన్ ఇవ్వక పోవటంతో భర్తీ ప్రక్రియ చేపట్టలేదు. అనంతపురం నగరంలో ఆరు సెక్షన్‌లుండగా మూడింటికి రెగ్యులర్ ఏఈలు లేరంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యుత్తు సరఫరాలో సమస్యలు, విద్యుత్తు బిల్లుల్లో హెచ్చుతగ్గులు, నూతన సర్వీసులకు దరఖాస్తులు వంటి తదితర సమస్యలపై రోజూ వినియోగదారులు పెద్దఎత్తున కార్యాలయాలకు వస్తుంటారు. వీరందరూ తమ సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన సమయంలో ఏఈలు అందుబాటులో ఉండటం లేదు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులకు వివరాలు తెలిపి వెనక్కి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపాటి పని కోసం కూడా నాలుగైదుసార్లు కార్యాలయాలకు రావాల్సిన దయనీయ పరిస్థితి ఉంది. ఏఈలపైనా ఒత్తిడి: నిబంధనల ప్రకారం డివిజన్, సబ్‌డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో జేఈలు ఉంటారు. కానీ, ఏఈల కొరత ఉండటంతో కొన్ని డివిజన్, సబ్‌డివిజన్, ఏఈ కార్యాలయాల్లో పనిచేస్తున్న జేఈలను ఖాళీలకు అనుగుణంగా సెక్షన్ కార్యాలయాలకు ఇన్‌ఛార్జులుగా నియమించారు. ఈ క్రమంలో జేఈలు లేకపోవటంతో అధికారులపైనా ఒత్తిడి పెరుగుతోంది. అన్ని పనులు తామే చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. కొన్ని కార్యాలయాల్లో సొంత డబ్బులు వేతనంగా ఇచ్చి ప్రైవేట్ వ్యక్తిని ఏర్పాటు చేసుకుని పనిచేయించుకుంటున్నారు. రోజు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అధికారుల టెలికాన్ఫరెన్సులుంటాయని, ఈ క్రమంలో సెక్షన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు విధులను కేటాయించేందుకే సమయం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తుశాఖలో ఏఈల కొరత వాస్తవమే. వినియోగదారులు, రైతులకు ఇబ్బంది లేకుండా ఏఈలు లేని ప్రతి సెక్షన్‌కు ఇన్‌ఛార్జులను నియమించాం. ఉద్యోగాల భర్తీ మా పరిధిలోని ఉన్నవారితోనే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ఏఈలను కేటాయించాలని ఉన్నతాధికారులను పలుమార్లు కోరాము.

పాలకుల నిర్లక్ష్యం.. పనులకు లభించని మోక్షం

తాడిపత్రి:తాడిపత్రి ఆదర్శ పురపాలికలో అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ఫలితంగా ప్రజలు అవస్థలు ఎదుర్కొవాల్సి వస్తోంది. మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరయ్యే పనులను మాత్రమే అధికార పార్టీ గుత్తేదారులు చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ముందుకు రాకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండిపోయాయి. తాడిపత్రి శివారు కాలనీలు, స్లమ్ ఏరియాలలో మౌలిక వసతులు కల్పించేందుకు గత ఏడాది15వ ఆర్థిక సంఘం నుంచి రూ.3 కోట్లు నిధులు మంజూరయ్యాయి. వీటితో భగత్‌సింగ్‌నగర్, టైలర్స్ కాలనీ, సీపీఐ కాలనీ, జయనగర్ కాలనీల్లో తాగునీటి పైపులైను, సీసీ దారులు, అంతర్గత మురుగునీటి పనుల కోసం 19 పనులు చేపట్టేందుకు గతేడాది మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచారు. అయితే 15వ ఆర్థిక సంఘం నుంచి బిల్లులు త్వరితగతిన కావని గుత్తేదారులు ముందుకు రావడం లేదు.

అప్పులు తెచ్చి తాము పనులు చేయలేమంటూ టెండర్ వేయడం లేదు. వెరసి కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. తాడిపత్రి పురపాలికలో గత ఏడాది సుమారు రూ.2 కోట్ల సాధారణ నిధులకు సంబంధించి పనులు జరిగాయి.

వీటిలో ప్రధానంగా రూ.24 లక్షలతో ఎస్టీపీల వద్ద ప్రధాన భూగర్భ మురుగునీటి పైపులు మార్చడం, శ్రీరాములపేటలో మురుగు కాలువ నిర్మాణం, పలు కాలనీల్లో తాగునీటి పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైపులకు మరమ్మతులు చేశారు. సాధారణ నిధులకు సంబంధించి బిల్లులు త్వరగా మంజూరవుతాయని అధికార పార్టీకి చెందిన గుత్తేదారులు ఆ పనులు మాత్రమే చేస్తున్నారు.

15వఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులను అలాగే వదిలేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి టెండర్ల ద్వారా గుత్తేదారులతో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండే పనులకు సంబంధించి గుత్తేదారుల అందరికీ అవకాశం కల్పిస్తున్నాం. మురుగు కాలువలు, సీసీదారులు ఏర్పాటు చేయిస్తాం. తాగునీరు అందేలా చూస్తాం.

పాత బిల్లుల దస్త్రాలకు రెక్కలు!

కమలానగర్, : ఎన్నికల వేళ ఓ ఇద్దరు యువ ఐఏఎస్‌ల నియామకంపై జిల్లాలో వాడివేడి చర్చకు తెరలేచింది. వారి చేరికపై సందిగ్ధం నెలకొంది. మూడు రోజుల క్రితమే జిల్లా కేంద్రానికి వచ్చినా నిర్దేశిత విధుల్లో చేరకపోవడంపై దుమారం రేగుతోంది. అధికార వైకాపా ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి వారి చేరికకు ఓ అధికారి మోకాలడ్డు పెట్టినట్లు విస్తృత ప్రచారం సాగుతోంది. ఖాళీగా ఉన్న ఉమ్మడి జిల్లా జడ్పీ సీఈఓగా యువ ఐఏఎస్ నిదియాదేవిని, మరొక యువ ఐఏఎస్ మేఘాస్వరూప్‌ను అనంత నగర పాలక సంస్థ కమిషనర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులు ఈ నెల 10వ తేదీ రాత్రే వెలువడినా 11న వెలుగులోకి వచ్చాయి. ఇదే రోజు సాయంత్రం వారిద్దరూ అనంత నగరానికి చేరుకుని, మర్యాదపూర్వకంగా కలెక్టర్ గౌతమిని కలిశారు. 12న విధుల్లో చేరుతారని ఆయా శాఖల అధికారులు తగిన దస్త్రాలను కూడా సిద్ధం చేశారు. జేసీ కేతన్‌గార్గ్ ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో 40కి పైగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈయన వెంట జడ్పీ సీఈఓగా నియమితులైన నిదియాదేవి సైతం వెళ్లారు. జడ్పీ సీఈఓగానే ఆమె పేరును జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు పేర్కొన్నారు. కానీ విధుల్లో మాత్రం చేరలేదు. అటు నగర కమిషనర్‌గా స్వరూప్ కూడా బాధ్యతలు తీసుకోలేదు. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి సీఈఓగా జేసీ కేతన్‌గార్గ్ వ్యవహరిస్తున్నారు. కొత్త సీఈఓ నియామకం కావడంతో పాత బిల్లుల వ్యవహారం తెరపైకి వచ్చింది. పాత అధికారులతోనే సంతకాలు చేయించుకోవాలన్న ఉద్దేశంతో గుత్తేదారులు అధికార వైకాపా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బిల్లుల బాగోతం చర్చకు తెరలేచింది. ఆగమేఘాలపై రూ.కోట్లల్లో బిల్లుల దస్త్రాలు సంబంధిత అధికారులకు చేరడంపై ఈ ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు.. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడిన జడ్పీ సర్వసభ్య సమావేశం ఈనెల 17న ఏర్పాటు చేశారు. కొత్త సీఈఓ సారథ్యంలో కాకుండా.. పాత సీఈఓ ఆధ్వర్యంలో జరపాలన్న ఉద్దేశంతో ఆ ఐఏఎస్ చేరికను వాయిదా వేశారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఇక కొత్త నగర కమిషనర్ చేరికపై కూడా అదే స్వరం వినిపిస్తోంది. ఇక్కడ కూడా రూ.కోట్లల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయి.

5 ట్రిలియన్ డాలర్ల

ఎకానమీగా ఆవిర్భావం ఖాయం

న్యూఢిల్లీ: మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు, అదనపు సంస్కరణలు, మెరుగైన సాంకేతికతను అవలంభించడం వంటి చర్యలకు కేంద్రం సంపూర్ణ మద్దతును అందిస్తుందని భారత్ కార్పొరేట్ విశ్వసిస్తోంది. ఈ దన్నుతో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించగలమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. డెలాయిట్ టచ్ తోహ్మత్సు ఇండియా ఎల్ఎల్పీ నిర్వహించిన సీఎక్స్వో సర్వేలో వెల్లడైన కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిస్తే... వచ్చే ఆర్థిక సంవత్సరంలో బలమైన ఆర్థిక వృద్ధిని భారత్ నమోదు చేస్తుందని వ్యాపార ప్రముఖులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్తో ప్రారంభమయ్యే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతంకన్నా ఎక్కువగా వృద్ధి రేటు నమోదవుతుందని 50 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. తద్వారా ఎకానమీపై పూర్తి ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధిక రేటును అంచనా వేస్తున్న పారిశ్రామిక రంగాలలో ఆటోమోటివ్ (50 శాతం), వినియోగం, రిటైల్ (66 శాతం), సాంకేతికత, మీడియా, టెలికమ్యూనికేషన్ (47 శాతం) శక్తి, సంబంధిత వనరులు (44 శాతం) ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు, పెరిగిన వాణిజ్య భాగస్వామ్యాలు, లాజిస్టిక్స్ వ్యయాల తగ్గింపు, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచే విధానాలు (తయారీలో తెలివైన ఆటోమేషన్, స్థిరమైన సాంకేతిక పరిజ్ఞానాల వైపు పెట్టుబడిని పెంచడం వంటివి) వృద్ధి ఊపును మరింత పెంచుతాయి. వినియోగదారుల ప్రాధాన్యతలను మారడం, బలమైన డిమాండ్, పట్టణీకరణ వృద్ధికి దోహదపడే ఇతర అంశాలు. ఆవిష్కరణలు, పరిశోధనలకు గ్లోబల్ హబ్గా భారతదేశం తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఉత్పాదక రంగం, సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు అవసరం. సెమీకండక్టర్ పరిశ్రమలో గణనీయమైన వృద్ధిని అంచనా వేస్తున్నందున పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం నుండి సమగ్రమైన, దీర్ఘకాలిక పాలసీ ఫ్రేమ్వర్క్ను పారిశ్రామిక వర్గాలు ఆశిస్తున్నాయి. స్థానిక కంపెనీలకు పరిశోధనా, అభివృద్ధి రంగాల్లో మద్దతు అవసరమని సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. 57 శాతం మంది పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించడానికి సమర్థవంతమైన మేధో సంపత్తి హక్కుల ఫ్రేమ్వర్క్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇటువంటి వ్యూహాత్మక చర్యలు భారతదేశానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. హై-టెక్నాలజీ తయారీ రంగాలలో పోటీతత్వాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ఆధునిక వ్యాపారానికి ఆధారం అయ్యిందని, వృద్ధికి అసాధారణ అవకాశాలను అందిస్తోందని పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. దాదాపు 99 శాతం మంది ఏఐ మరింత పురోగతిని ఆకాంక్షిస్తున్నారు. కాగా, 70 శాతం వినియోగ, రిటైల్ వ్యాపారాలు ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ మద్దతును కోరుతున్నారు. డేటా అంశాల్లో నైతిక విధానాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెబుతున్నారు. 4.0 సాంకేతికతలను (ఏఐ, ఎంఎల్, ఎన్ఎల్పీ, కంప్యూటర్ విజన్) అమలు చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని పరిశ్రమ పెద్దలు అంచనా వేస్తున్నారు, దానితో పాటు మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో నిరంతర ప్రయత్నాలతో పాటు, ముఖ్యంగా టైర్-2, 3 నగరాల్లో మానవ, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. భారతదేశ వృద్ధిని ప్రోత్సహించడానికి, స్థిరమైన వ్యాపార విస్తరణకు, దేశంలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి పన్ను ఖచ్చితత్వం అవసరమని 80 శాతం మంది పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. భౌగోళిక ఉద్రిక్తతల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించడం లో భాగంగా, జీ 20 దేశాలు సమన్వయంతో పనిచేయాలని, సరఫరాల చైన్ను క్రమబద్ధీకరించాలని పారిశ్రామికవేత్తలు ఉద్ఘాటించారు.

మార్కెట్లలో యూనియన్

నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..

కొత్త వారంలో వరుసగా రెండో రోజు సైతం దేశయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించాయి. దీనికి తోడు యూనియన్ బడ్జెట్ ప్రకటన ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఉదయం 9.18 గంటల సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంలో ట్రేడింగ్ కొనసాగిస్తుండగా.. మరో సూచీ నిఫ్టీ 50 పాయింట్ల మేర నష్టంలో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 210 పాయింట్ల నష్టంతో కొనసాగుతున్నాయి. అయితే ఈ క్రమంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మాత్రం 64 పాయింట్ల మేర లాభంతో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో ప్రధానంగా అమెరికా మార్కెట్లు సైతం నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించటం, రానున్న ఫెడ్ మీటింగ్, మధ్యంతర బడ్జెట్ దేశీయ పెట్టుబడిదారులను అప్రమత్తం చేశాయి. ఈ క్రమంలో టీసీఎస్, వోల్టాస్, ఎల్ టి కంపెనీల షేర్లు ప్రధానంగా ఫోకస్ లో కొనసాగుతున్నాయి. ఎన్ఎస్ఈలో టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, అదానీ పోర్ట్స్, హిందాల్కొ, కోల్ ఇండియా, రిలయన్స్, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్, బీపీసీఎల్, సన్ ఫార్మా, టాటా స్టీల్, సిప్లా, బజాజ్ ఫైనాన్స్,నెస్లే, ఐటీసీ, ఐషర్ మోటార్స్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాయి.

ఇదే క్రమంలో ఎల్ టి, టైటాన్, కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ టిఐఎమ్, ఎస్బీఐ లైఫ్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్,
హెచ్సీఎల్ టెక్, హీరో మోటార్స్, విప్రో, పవర్ గ్రిడ్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ, అపోలో హాస్పిటల్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ సహా మరిన్ని కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా మార్కెట్లో కొనసాగుతున్నాయి.

క్యూ3వో కుమ్మేసిన అదానీ టోటల్ గ్యాస్



అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీల్లో ఒకటైన అదానీ టోటల్ గ్యాస్ తాజాగా తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను నేడు ప్రకటించింది. హిండెన్ బర్గ్ దాడి తర్వాత కంపెనీ ఊహించని రీతిలో పుంజుకుని మంచి ఫలితాలను ప్రకటించింది. అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ డిసెంబర్ త్రైమాసికంలో రూ.177 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.150 కోట్ల కంటే 18 శాతం అధికం. అలాగే మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 శాతం పెరిగి రూ.1,244 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో రూ.300 కోట్లకు చేరుకుంది. దేశంలోని అన్ని భౌగోళిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగంగా ట్రాక్ చేయడం ద్వారా రూపంలో సహజ వాయువును సులభంగా యాక్సెస్ చేయడం అదానీ టోటల్ గ్యాస్ ప్రస్తుత ప్రాధాన్యత కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. అదానీ టోటల్ ఎనర్జీస్ ఈ-మొబిలిటీ లిమిటెడ్ దేశంలోని 10 రాష్ట్రాల్లోని 46 నగరాల్లో 329 ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ప్రారంభించింది. దీనికి తోడు అదనంగా వివిధ ప్రాంతాల్లో 1050 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడైంది. రానున్న కాలంలో వీటిని దేశంలోని 20 రాష్ట్రాల్లోని 130 నగరాలకు విస్తరిస్తామని కంపెనీ చెబుతోంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చిన మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాజెక్ట్పై సన్నాహక పని ఇప్పటికే ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఎల్ఎన్జీ రిటైల్ అవుట్లెట్ను నిర్మించడం ద్వారా రవాణా ఇంధనంగా ఎల్ఎన్జీ విభాగంలో అవకాశాలను ప్రారంభించింది. గుజరాత్లోని దహేజ్లో జూలై 2024 నాటికి ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా అంతటా వివిధ వ్యూహాత్మక ప్రదేశాలలో ఎల్ఎన్జీ స్టేషన్ నెట్వర్క్ను సెటప్ చేయడానికి ప్రణాళికను కంపెనీ సిద్ధం చేసింది.

పెరిగిన పసిడి ధరలు!

గత 2-3 రోజులుగా స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు మళ్లీ షాక్ ఇస్తున్నాయి. వరుసగా రెండోరోజు పసిడి ధరలు పెరిగాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,150 ఉంటే.. 24 క్యారెట్ల ధర రూ.63,420గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000గా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా నమోదైంది.
చెన్నైలో22 క్యారెట్ల పసిడి ధరరూ.58,600, 24 క్యారెట్ల ధర రూ.63,930గా ఉంది. బెంగళూరు, కోల్కతా, కేరళలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000కాగా..24క్యారెట్ల ధర రూ.63,270గా ఉంది. హైదరాబాద్, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,000 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.63,270 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,800, 24 క్యారెట్ల ధర రూ.63,050 ఉంది.

ప్రపంచ ఎకానమీపై ఐఎంఎఫ్ కీలక ప్రకటన

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి 2024 అవుట్లుక్ను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అప్గ్రేడ్ చేసింది. ఒడిదుడుకులను ఎదుర్కొంటూ అమెరికా వృద్ధి పయనం, ద్రవ్యోల్బణం నెమ్మదించడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది.
తాజా అవుట్లుక్లో 2024 వృద్ధి రేటును ఇంతక్రితం 2.9 శాతం అంచనాల నుంచి 3.1 శాతానికి పెంచింది. ప్రపంచ
వ్యాప్తంగా చూస్తే.. ద్రవ్యోల్బణం అవుట్లుక్ను తగ్గించింది. 2023లో 6.8 శాతం ద్రవ్యోల్బణం ఉంటే, 2024లో ఇది 5.8 శాతానికి, 2025లో 4.4 శాతానికి తగ్గుతుందని అంచనావేసింది.

ఉద్యోగులకు షాక్ ఇచ్చిన పేపాల్..

2,500 మందిపై వేటు

ప్రపంచవ్యాప్తంగా టెక్రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. గూగుల్,మైక్రోసాఫ్ట్,అమెజాన్,ట్విట్టర్, లింక్డిన్, మెటావంటి టెక్ దిగ్గజాలు ఒకదాని తర్వాత ఒకటి సంస్థలోని ఉద్యోగులను ఇప్పటికే తొలగించాయి.పలు కంపెనీలు ఇంకా లేఆఫ్స్ కొనసాగి స్తున్నాయి. ఆయా సంస్థలు గత ఏడాది కాలంగా విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా మరో దిగ్గజ సంస్థ లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ఇచ్చింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ దిగ్గజం పేపాల్ ప్రపంచ వ్యాప్తంగా 9శాతం ఉద్యోగులను తొలగించనున్న ట్లు ప్రకటి ంచింది. కంపెనీ నిర్ణయంతో సుమారు 2,500 మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు.ఈ మేరకుఉద్యోగులకు కంపెనీసీఈవో అలెక్స్ క్రిస్లేఖరాశారు. ఉద్యోగాలు కోల్పోతున్న వారికి ఈ వారాంతంలో సమా చారం అందజేస్తామని లేఖలో వెల్లడిం చారు. కంపెనీలో డూప్లికేషన్ తగ్గించడం, వనరులను సమర్థంగా వినియోగించడం, ఆటోమేషన్ వినియోగంతో సంక్లిష్టతలు తొల గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

రెడ్డీస్ లాభం 1,379 కోట్లు..

క్యూ3లో 11 శాతం పెరిగిన ప్రాఫిట్



రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.1,379 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,247 కోట్లతో పోలిస్తే 11 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.6,770 కోట్ల నుంచి రూ.7,215 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం కంపెనీకి కలిసొచ్చింది. ముఖ్యంగా ఇక్కడి మార్కెట్లోకి కొత్త ఔషధాలను విడుదల చేయడంతోపాటు గత మందులకు డిమాండ్ అధికంగా ఉండటం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికాలో కంపెనీ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.3,349 కోట్లకు చేరుకున్నాయి. యూరప్ నుంచి రావాల్సిన ఆదాయం 15 శాతం భారత్లో కంపెనీ ఔషధాలను విక్రయించడంతో రూ.1,180 కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే త్రైమాసికం కంటే ఇది 5 శాతం అధికం. అలాగే అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి రూ.1,283 కోట్లు లభించాయి. అంతర్జాతీయంగా జనరిక్ ఔషధాలు విక్రయించడంతో రూ.6,309 కోట్ల నిధులు సమకూరాయి. ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో రూ.20,833 కోట్ల ఆదాయంపై రూ.4,261 కోట్ల నికర లాభాన్ని గడించింది.

2జీ, 3 జీ సేవలను పూర్తిగా నిలిపివేయండి..

ట్రాయ్కు జియో, వొడాఫోన్ ఐడియా ప్రతిపాదనలు

దేశంలో ఒకవైపు ఇంటర్నెట్ సేవలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. 4జీ, 5జీ అంటూ టెలికం సంస్థలు తమ నెట్వర్క్ను అప్గ్రేడ్ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయి. అయినప్పటికీ 2జీ, 3జీ సర్వీసులు వాడేవాళ్లు దేశంలో చాలానే ఉన్నారు. గ్రామాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో పెద్దవాళ్లు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జీ సేవలనే వినియోగించుకుంటున్నారు. అయితే అలాంటి వాళ్లకు షాక్ ఇచ్చేందుకు జియో, వొడాఫోన్ ఐడియా సిద్ధమయ్యాయి. 5జీ నెట్వర్క్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా 2జీ, 3జీ సేవలు అందించడం అవసరం లేదని.. వాటిని పూర్తిగా నిలిపివేయాలని తాజాగా టెలికం నియంత్రణ సంస్థ (ట్రాయ్)కు ప్రతిపాదించాయి. దీనికి సంబంధించి కేంద్రమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించాయి. 2జీ/3జీ సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ట్రాయ్కు జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జీ, 5జీలోకి మారతారని అభిప్రాయపడింది. దీనివల్ల అనవసరపు నెట్వర్క్ వినియోగ భారం తగ్గుతుందని వివరించింది. అంతేకాకుండా 5జీ ఎకో సిస్టమ్ వృద్ధిలో వేగవంతమవుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో 5జీ ఎకోసిస్టమ్ కీలక పాత్ర పోషిస్తుందని జియో అభిప్రాయపడింది. అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని పేర్కొంది. ఇప్పటికీ పాతకాలపు 2జీ నెట్వర్క్ను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జీ, 5 జీ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకోలేకపోతున్నారని తెలిపింది. అధునాతన కలిగిన స్మార్ట్ఫోన్ వినియోగించే సామర్థ్యం లేకపోవడం అలాగే వాటికి కొనే స్తోమత లేకపోవడంతో చాలామంది పాతకాలపు టెక్నాలజీనే వాడుతున్నారని తెలిపింది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తుందని అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తుండటంతో వారంతా 4జీ, 5జీకి మారాలంటే తమ ఫోన్లను మార్చాల్సి ఉంటుంది. కొత్త హ్యాండ్సెట్ కొనడం కోసం కనీసం 5 నంచి 10 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అది కాకుండా స్మార్ట్ఫోన్ ఆపరేటింగ్ రాని వృద్ధులు కూడా చాలామందే ఉన్నారు.



రిమోట్ వర్కింగ్పై మేనేజర్లకు ఐబీఎం వార్నింగ్

ఇప్పటికీ రిమోట్ వర్కింగ్లో ఉన్న మేనేజర్లకు ఐబీఎం గట్టి వార్నింగ్ ఇచ్చింది. కంపెనీ సమీపంలో నివసించాలని లేదా సంస్థ నుంచి వైదొలగాలని అల్టిమేటం జారీ చేసింది. వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయంలో లేదా క్లైంట్ లొకేషన్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని అమెరికా కేంద్రంగా కంపెనీలో పనిచేసే మేనేజర్లందరినీ ఐబీఎం హెచ్చరించింది. వైద్యపరమైన కారణాలతో రిమోట్ వర్క్ మినహాయింపు పొందుతున్న వారు ఆగస్ట్ నాటికి ఐబీఎం కార్యాలయాల సమీపానికి రీలొకేట్ కావాలని కోరింది. ఐబీఎం కార్యాలయాలకు దగ్గరగా చేరుకోని వారు, రిమోట్ అప్రూవ్ కలిగిన ఉద్యోగాల్లో లేని వారు ఐబీఎం నుంచి నిష్క్రమించవచ్చని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ గ్రాంగర్ పేర్కొన్నారు. ముఖాముఖి సంప్రదింపులు, వెసులుబాటు మధ్య సమతూకం పాటించే పని వాతావరణం కల్పించే దిశగా ఐబీఎం దృష్టి సారిస్తుందని కంపెనీ ప్రతినిధి చెప్పారు. ఎగ్జిక్యూటివ్లు, మేనేజర్లు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయాల్లో పనిచేయాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఇక ఐబీఎం సీఈవో అర్వింద్ కృష్ణ కార్యాలయంలో పనిచేయడం అవసరాన్ని గతంలో పలుమార్లు నొక్కిచెప్పారు. ఆన్ సైట్లో పనిచేయని వారికి పదోన్నతులు దక్కడం అరుదని బ్లూమ్బర్గ్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

అతిపెద్ద ఎకానమీగా భారత్..?

భారతదేశం వాస్తవ జీడీపీ వృద్ధి 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేస్తుంది. మధ్యంతర కేంద్ర బడ్జెట్కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలను పేర్కొంది. 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదని, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పేర్కొంది. రానున్న మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పేర్కొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచం కేవలం 2 శాతం వృద్ధి సాధించబోతుందని, కానీ భారత్ రానున్న రోజుల్లో 7 శాతం వృద్ధి సాధించబోతున్నట్లు ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీన్ని ఎకనామక్సర్వేగా భావించకూడదని నాగేశ్వరన్ స్పష్టం చేశారు.
ఆర్థికనివేదిక ప్రకారం భారతదేశ వృద్ధిని రెండు దశలుగా విభజించారు. 1950 నుంచి 2014 వరకు ఒకదశ. 2014-2024 వరకు రెండో దశగా పరిగణించారు. 2012-13, 2013-14 మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ బలహీనపడినట్లు నివేదిక చెప్పింది. దాంతో జీడీపీ 5 శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు చేసినట్లు తెలిసింది.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Narendra Printers, 64-156, U/S Old Bus Stand Kurnool, Published from : H.No. 2nd Floor, Reddy Building, Bhagyanagar, Kurnool, A.P.
APTEL/2108/28008., Editor : GONGULURI VENUGOPAL SHARMA, Cell : 9440391525, E-mail : Prajadarbar94@gmail.com